నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సూర్య 18వ వసంతంలోకి...

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 162

గురువారం | 3 ఏప్రిల్ 2025 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర శుద్ధ పంచమి తె.5.25, రోహిణి మ.12.26 వర్జ్యం సా.5.46 నుంచి 7.18 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.01 నుంచి 10.50 వరకు తిరిగి మ.2.54 నుంచి 3.42 వరకు

## బీజేపీ వల్లే పార్లమెంట్

# వక్ఫ్ వశం కాలే

### పార్లమెంట్‌ను వక్ఫ్ నుంచి ప్రధాని మోడీ కాపాడారు

- 123 స్థలాలను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టింది
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కిరణ్ రిజిజు
- వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరం
- సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ప్రశ్నిస్తారా?

చారిత్రాత్మక వక్ఫ్ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లును సభ ముందుంచారు. రిజిజు ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌పై కేంద్రమంత్రి నిప్పులు చెరిగారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్, విమానాశ్రయ భూములను వక్ఫ్ ఇచ్చేదని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంట్ని వక్ఫ్ స్వాధీనం చేసుకోవడాన్ని ఆపేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి చేసిన మార్పులు ఇతర చట్టాల కన్నా అధిక ప్రభావం చూపించినందున వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరమని రిజిజు అన్నారు.



6లో

## శాంతి చర్చలకు సిద్ధం



6లో

- కాల్పుల విరమణ పాటిస్తాం
- కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన

మావోయిస్ట్ రహిత భారత్ నినాదంతో ఆపరేషన్ కగార్ను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ. ఈ క్రమంలో గత 100 రోజుల్లో వివిధ ఎన్కౌంటర్లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి.

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



- వెంటాడుతున్న ట్రంప్ టారిఫ్ భయాలు
- అయినప్పటికీ పుంజుకున్న భారత స్టాక్ మార్కెట్ సూచీలు
- బ్యాంకింగ్, ఐటీ స్టాక్స్ అండతో ముందడుగు వేసిన మార్కెట్

## ట్రంప్ ఎఫెక్ట్



- అక్రమ వలసలపై సరికొత్త రికార్డ్!
- మెక్సికో సరిహద్దుల్లో కనిపించని అక్రమ వలసదారుల జాడ
- మార్చిలో రికార్డ్ స్థాయిలో పడిపోయిన అక్రమ వలసలు


వివరాలు-6లో

## నూతన ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని

# వేదిక చేస్తాం

- వచ్చే 5 ఏళ్లలో 20 వేల స్టార్టప్‌ల స్థాపనే లక్ష్యం
- రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములుకండి - ఇంటికో ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేయండి
- పారిశ్రామికవేత్తలు, మేధావులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ని తీర్చిదిద్దేందుకు... వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు.



2లో

## రష్యాను టెన్షన్ పెడుతున్న కొత్త వైరస్



6లో

రష్యాలో మరో కొత్త వైరస్ విజృంభిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. అంతుచిక్కని వైరస్ కారణంగా రష్యా ప్రజలకు విపరీతమైన దగ్గుతో నోటిలో నుంచి రక్తం పడుతుందనే కథనాల్లో పేర్కొన్నాయి. వీరికి కోవిడ్ టెస్టులు చేయగా.. నెగిటివ్ వచ్చిందని.. ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశాయి.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## టీటీడీ భక్తులకు

# మెరుగైన సేవలు


- సామాన్య భక్తులకు పెద్ద పీట
- పలు అభివృద్ధి పనులపై ముఖ్యనిర్ణయాలు
- భక్తుడికి, భగవంతుడికి అనుసంధానకర్తగా టిటిడి పాలకమండలి
- సీఎం చంద్రబాబు సూచనలు



2లో

పెరుగు తున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలదించాలని టిటిడి పాలకమండలికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశిం చారు.. సామన్య భక్తులకు పెద్ద పీట వేయాలని కోరారు.

## వైభవంగా వసంత నవరాత్రోత్సవాలు



2లో

- దుర్గమ్మ దర్శనానికి తరలివస్తున్న భక్తులు
- ఇంద్రకీలాద్రిపై వెల్లి విరుస్తున్న ఆధ్యాత్మిక శోభ

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రాచుర్యం పొందిన విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కనకదుర్గమ్మ వారికి కన్నుల పండుగగా పుష్పార్చన జరుగుతుంది.

## ఐదుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి ఎంపికైన ఐదుగురు శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు,బిటి నాయుడు,కొణిదల నాగేంద్ర రావు (నాగబాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని చైర్మన్ చాంబరులో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు.



2లో

## ముస్లింల మతస్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ బిల్లు




2లో

- చరిత్రలో బ్లాక్ డేగా నిలవనున్న బిల్లు
- వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర
- 20 కోట్ల ముస్లింలు వేదనను విస్మరించిన ప్రభుత్వం
- షర్మిల ధ్వజం

ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. దేశంలో మైనార్టీలను అణిచివేసే కుట్రలో భాగంగా ఈ సవరణ బిల్లు వస్తుందని, రాజ్యాంగ వ్యతిరేక బిల్లు ప్రవేశపెడుతున్న నేడు బ్లాక్ డే గా చరిత్రలో నిలిచిపోతుందన్నారు.

## అంతా ఇంతే!




ఈ ప్రకటన చూసి శాంతి కోసం వస్తామంటున్నారు

## 11 నెలల పాలనలో హామీలు గాలికి



- సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికి ఎగిరిపోయాయి
- విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారు
- పారదర్శకతకు పాతరేశారు
- కూటమి పాలనపై : జగన్ ధ్వజం

వివరాలు-3లో

## సీబీజీ ప్లాంట్‌కు మంత్రి లోకేష్

# భూమిపూజ

- పేదరికం లేని ప్రకాశం జిల్లా మా లక్ష్యం, సాధించి తీరుతాం
- ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే మా సింగిల్ టార్గెట్
- కనిగిరి ప్రాంతంలోనే 50 సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేస్తా
- రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను.. రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తా
- కనిగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే ఉగ్ర పాత్ర కీలకం
- కనిగిరి ప్రాంతానికి రిలయన్స్ రాకపై ఎమ్మెల్యే ఉగ్ర కృషికి జననీరాజనం



3లో

## ఇక నుండి స్థానిక


# సంస్థలకే నిధులు

- విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మెరుగు పరుస్తాం
- పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం
- ఎమ్మెల్యే సుజనతో కలిసి సుజనా మిత్ర కార్యక్రమం ప్రారంభం

అస్తవ్యస్తవ్య విధానాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ విమర్శించారు. స్థానిక సంస్థల ద్వారా పన్నుల రూపంలో వచ్చిన వేల కోట్ల రూపాయలను దారి మళ్లించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులకు కనీసం మ్యాచింగ్ పండు కూడా జగన్ ఇవ్వలేదన్న ఆయన, ప్రస్తుత బడ్జెట్ అప్పులు తీర్చడానికే సరిపోతుందన్నారు.




2లో



● దుర్గమ్మ దర్శనానికి తరలివస్తున్న భక్తులు
● ఇంద్రకీలాద్రిపై వెల్లి విరుస్తున్న ఆధ్యాత్మిక శోభ

# వైభవంగా కొనసాగుతున్న వసంత నవరాత్రోత్సవాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే అత్యంత ప్రాచుర్యం పొందిన విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ కనకదుర్గమ్మ వారికి కన్నుల పండుగగా పుష్పార్చన జరుగుతుంది. శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకల్లో భాగంగా అమ్మవారికి నిర్వహించే వసంత నవ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గత నెల 30వ తేదీ ఆదివారం నుండి ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఏప్రిల్ ఏడవ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు కనకదుర్గమ్మ వారికి వివిధ రకాల పూజలతో ప్రత్యేక పుష్పార్చనను సాంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నారు. ఆలయ వైదిక కమిటీ పర్యవేక్షణలో ప్రతిరోజూ జరుగుతున్న ఈ పుష్పార్చనలో భాగంగా నాల్వ రోజు బుధవారం కనకదుర్గమ్మ వారికి మందార పూలు, ఎర్రకలువలు, మల్లెపూలు, ఇతర ప్రత్యేక పుష్పాలతో అర్చనలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పూజ మండపంలో అశేష సంఖ్యలో హాజరైన భక్తుల మధ్య పుష్పార్చనను వేద పండితులు నిర్వహించారు.

ప్రధాన ఆలయం నుండి పుష్పాలను అర్చకులు, అధికారులు అర్చన ప్రాంగణానికి వెదురు బుట్టల్లో పుష్పాలను తీసుకువచ్చి అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు.


ఈ పుష్పార్చనను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రికి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభ వెల్లి విరుస్తోంది.

## నూతన ఆవిష్కరణలకు ఏపీని

# వేదిక చేస్తాం

● వచ్చే 5 ఏళ్లలో 20 వేల స్టార్టప్‌ల స్థాపనే లక్ష్యం ● రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో భాగస్వాములుకండి - ఇంటికో ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేయండి ● పారిశ్రామికవేత్తలు, మేధావులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ని తీర్చిదిద్దేందుకు... వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ సంకల్పాన్ని నిజం చేసేందుకు పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు, ప్రొఫెసర్లు, మేధావులు ముందుకురావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా పారిశ్రామిక వేత్తలు రావాలని, నూతన ఆవిష్కరణలకు ఏపీ హబ్ కావాలని, అదే స్థాయిలో పెట్టుబడులు కూడా ఆశిస్తున్నామని అన్నారు. అందిరిలో స్ఫూర్తి నింపేందుకే ఇన్నోవేషన్‌కు హబ్‌కు రతన్ టాటా వంటి గొప్ప వ్యక్తి పేరు పెట్టామని చెప్పారు. బుధవారం సచివాలయంలో పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విద్యావంతులతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు. ఆర్టీఐహెచ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న టాటా గ్రూపు, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ సహా మరికొందరు ప్రముఖులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

**నాటి సంస్కరణలతో సత్ఫలితాలు :** భారతీయులు దేశవిదేశాల్లో ఎంట్రప్రెన్యూర్లుగా ఎదిగారని, అలాగే తలసరి ఆదాయంలోనూ విదేశీయులు కన్నా ఎక్కువ ఆర్జిస్తున్నారని, వారిలో 30 శాతం తెలుగు ప్రజలు ఉన్నందుకు తనకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. నిజానికి ఇప్పుడు తెలుగు ప్రజలు ఈ స్థాయికి చేరుకోవడానికి తాను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు తీసుకువచ్చిన సంస్కరణల ఫలితమని చెప్పారు. సీఐఐ సమావేశాలు నిర్వహించడం, ఇంజినీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, మైక్రోసాఫ్ట్ సహా ప్రముఖ కంపెనీలు ఏర్పాటయ్యేలా చూడటంతో హైదరాబాద్ దశ-దిశ మారిపోయిందన్నారు. నాడు హైదరాబాద్‌ను ఐటీ హబ్ చేసినట్టుగానే, ఇప్పుడు అమరావతిని క్వాంటమ్ వ్యాలీ చేయాలనేది తన సంకల్పంగా చెప్పారు. అలాగే వన్ ఫ్యామిలీ - వన్ ఐటీ ప్రొఫెషనల్ అని గతంలో తాను చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలు ఇచ్చాయని గుర్తు చేశారు. భారతీయులు ఎక్కడ ఉన్నా ఆయా ప్రాంతాలను, అక్కడ పరిస్థితులను ఆకళింపు చేసుకుని ప్రతిభతో రాణిస్తున్నారని అన్నారు. దూరం అనేది ప్రపంచంలో ఒక సమస్య కాదన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు అడుగులు వేశామన్నారు.

**పీ4లో భాగస్వాములు అవ్వండి :**
గతంలో తమ ప్రభుత్వం పీ3 కార్యక్రమాన్ని చేపట్టిందని దాంతో కొన్ని కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని... ఈసారి జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్టు ముఖ్యమంత్రి చెప్పారు. సమాజంలో ఉన్నత వర్గాలు, అట్టడుగున ఉన్న పేదలకు అండగా నిలవడమేనని అన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి వారు ఇతరుల సహాయంతోనే పైకి వచ్చారని ముఖ్యమంత్రి వివరించారు. మీరందరూ కూడా సమాజంలో సమానతల కోసం, పేదరిక నిర్మూలనకు కదిలిరావాలని, అందరూ పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.

**ఇంటికో ఎంట్రప్రెన్యూర్ మంచి ఆలోచన :**
వన్ ఫ్యామిలి-వన్ ఎంట్రప్రెన్యూర్, జీరో పావర్టీ-పీ4 కార్యక్రమాలు ఎంతో ఉన్నతమైనవని... ముఖ్యమంత్రి ఆశయంపై సమావేశానికి హాజరైన పలువురు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వచ్చే ఏడాది కల్లా అమరావతిలో బిట్స్ పిలానీ క్యాంపస్ ఏర్పాటు చేసి ఫస్ట్ బ్యాచ్ అడ్మిషన్లు చేపడతామని బిట్స్ పిలానీ వైస్ చాన్సలర్ వి.రామగోపాలరావు, అలాగే అమరావతి క్వాంటమ్ వ్యాలీలో కూడా తాము భాగస్వామి కావాలనుకుంటున్నామని చెప్పారు. విశాఖపట్నంలో జీఎంఆర్ ఐటీ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జీఎంఆర్ సంస్థల అధినేత జీఎంఆర్ అన్నారు.

**వచ్చే 5 ఏళ్లలో 20,000 స్టార్టప్‌లు :**
వచ్చే ఐదేళ్లలో 20,000 స్టార్టప్‌లు ఏర్పాటు అయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యం. దీంతో లక్ష మందికి ఉద్యోగాలు లభిస్తాయి. 10 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు వస్తాయి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌గా అమరావతి ఉంటుంది. దీనికి గ్రూపు లీడర్‌గా టాటా గ్రూపు ఉంటుంది. ఎల్ అండ్ టీ, ఎఎంఎన్ఎస్ పార్టనర్లుగా వ్యవహరిస్తాయి. అమరావతి హబ్‌కు రాష్ట్రంలో 5 స్పోక్స్ అనుబంధంగా ఉంటాయి. స్పోక్స్ లీడ్ పార్టనర్లుగా అనంతపురానికి-జెఎస్‌డబ్లు, తిరుపతికి-అదానీ గ్రూపు, విజయవాడకు-మేఘా గ్రూపు, రాజమహేంద్రవరానికి-గ్రన్‌కో, విశాఖపట్నానికి-జీఎంఆర్ గ్రూపు వ్యవహరిస్తాయి.

# అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 3వ వక్ఫ్ బోర్డ్ సమావేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడలోని కాలేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 3 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రవేశపెట్టిన అజెండా లపై ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పలు మ్యానేజింగ్ కమిటీలు, పలు ముతవల్లీలను నియమించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ముస్లిం లకు ఉచిత విద్య అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అతి త్వరలో దాని వివరాలు తెలియచేస్తామని అన్నారు. వక్ఫ్ ఆస్తుల అద్దె ల సవరణకు రెంట్ రివ్యూ కమిటీ ను నియమించామని తెలిపారు. 2025-26 నుంచి 2027-28 సంవత్సరాలకు గాను డైరెక్ట్ మ్యానేజ్మెంట్ లో ఉన్న 933 ఎకరాల వక్ఫ్ ఆస్తులను లీజుకు ఇవ్వనున్నామని తెలిపారు. రాష్ట్రంలో వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగపడే వక్ఫ్ భూములను అభివృద్ధి చేయడానికి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి డెవలపర్లను, సంస్థలను, పారిశ్రామిక వేత్తలను దీర్ఘకాలిక లీజు లేదా పబ్లిక్ - ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ ) ద్వారా ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ కింద ఆహ్వానిస్తున్నామని తెలిపారు.
ఈ భూములపై సౌర విద్యుత్ ప్రాజెక్టులు, పారిశ్రామిక సంస్థలు, వాణిజ్య కాంప్లెక్సులు, విద్యా సంస్థలు, హాస్పిటల్‌లు, ఇతర వాణిజ్య ప్రాజెక్టులు అభివృద్ధి చేసే అవకాశం ఉందని వివరించారు. సమావేశంలో బోర్డ్ సభ్యులైన శాసనమండలి సభ్యులు మొహమ్మద్ రుహుల్లా, శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్, ఖాజా, అక్రమ్, ఇస్మాయిల్ బేగ్, ఆఫియా, ముక్రం హుస్సేన్, దావూద్ భాషా బఖావి, బేపారి జాకీర్ అహమద్ సీఈఓ మొహమ్మద్ అలీ వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

# ఐదుగురు ఎమ్మెల్సీల ప్రమాణ స్వీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలికి ఎంపికైన ఐదుగురు శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు,బిటి నాయుడు,కొణిదల నాగేంద్ర రావు(నాగబాబు) పేరాబత్తుల రాజశేఖర్,ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లచే బుధవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని చైర్మన్ చాంబరులో రాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు సభ్యులచే శాసన మండలి సభ్యులుగా ప్రమాణం చేయించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు కె.అచ్చన్నాయుడు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్,ఉప కార్యదర్శి రాజ్ కుమార్,ఇతర అధికారులు, పలువురు ఎంఎల్ఏలు,ఎంఎల్సిలు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







# ఇక నుండి స్థానిక సంస్థలకే నిధులు


● విజయవాడలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మెరుగు పరుస్తాం ● పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం ● ఎమ్మెల్యే సుజనతో కలిసి సుజనా మిత్ర కార్యక్రమం ప్రారంభం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అస్తవ్యస్తవ్య విధానాలతో గత వైసీపీ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసిందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ విమర్శించారు. స్థానిక సంస్థల ద్వారా పన్నుల రూపంలో వచ్చిన వేల కోట్ల రూపాయలను దారి మళ్ళించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులకు కనీసం మ్యాచింగ్ పండు కూడా జగన్ ఇవ్వలేదన్న ఆయన, ప్రస్తుత బడ్జెట్ అప్పులు తీర్చడానికే సరిపోతుందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు వారికే అందజేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. విజయవాడలోని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, మాజీ కేంద్రమంత్రి సుజనా చౌదరితో కలిసి ఆయన భవానిపురంలో సుజన మిత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గంలో డివిజన్ కోఆర్డినేటర్లను ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు డివిజన్ కోఆర్డినేటర్లకు ఎలక్ట్రిక్ బైకులను మంత్రి నారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుజన చౌదరితో మంచి స్నేహం ఉంది, ఇద్దరం కలిసి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు చేశామన్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనాకి అపారమైన అనుభవం ఉందని, ప్రజాసేవకే ఆయన నిత్యం తపిస్తారని చెప్పారు. 2014-19 మధ్య పురపాలక శాఖకు బడ్జెట్ ఉండేదన్న మంత్రి నారాయణ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం తీసుకున్న లోన్లు అప్పులు కట్టడానికి బడ్జెట్ సరిపోతుందన్నారు. 2019 లో ఏఐఐబి నుంచి 5380 కోట్ల నిధులు తీసుకొచ్చామని, కానీ గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్స్ ఇవ్వకపోవడం వల్ల ఆ నిధుల విడుదల నిలిచిపోయిందనీ గుర్తుచేశారు. గత ప్రభుత్వం నిధులు ఇచ్చి ఉంటే ప్రతి ఇంటికి మనిషికి 135లీటర్ల నీరందించే అవకాశం కలిగి ఉండేదన్నారు. మళ్ళీ సీఎం చంద్రబాబు చొరవతో నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 8500 అమృత్ పథకానికి నిధులిస్తే గత ప్రభుత్వం మ్యాచింగ్ ఫండ్ ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని, చంద్రబాబు అపార అనుభవంతో చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు వివిధ పన్నుల ద్వారా కట్టిన 3వేల కోట్ల నిధులు సీఎం ఎఫ్ఎస్ నుంచి ఇతర అవసరాలకు వాడేశారనీ, ఆ నిధులు ఉంచితే మున్సిపాలిటీలు తీవ్రంగా నష్టపోతాయనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పిన ఆయన ఇకపై మున్సిపాలిటీల నిధులు ఆయా మున్సిపాలిటీలకు ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో విజయవాడ మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు తిరిగి ప్రారంభిస్తామ్మి ప్రకటించారు. సుజన మిత్ర కార్యక్రమానికి త్మ తరవున అధికారుల సహకారం ఖచ్చితంగా అందిస్తామని, విజయవాడ వెస్ట్ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు సహకారం పూర్తిగా అందిస్తానన్నారు. ఎమ్మెల్యే సుజన చౌదరి మాట్లాడుతూ ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమ్మి, 9నెలలుగా చూసినా ఎవరూ ముందుకు రాలేదనీ, ప్రభుత్వం చేసే వరకు ఎదురు చూడకుండా మనమే పూనుకోవాలని పనులు ప్రారంభించినట్లు చెప్పారు. గత ఐదేళ్లలో ఖజానా దివాళా తీయించారని ఆరోపించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో కలసి పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తాన్నారు. భవిష్యత్ లో సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయం చేయాలన్న ఆయన తర్వాత సేవకులుగా ఉండాలని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా చేయడం తన ఉద్దేశమని చెప్పారు. అసాంఘీక వ్యక్తులను అరికట్టాలన్నారు.




# కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు

● ఇంటి నుంచి పని చేయడానికి ఎక్కువ మంది ఆసక్తి ● 50 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ప్రభుత్వ అంచనా ● ఇప్పటి వరకు 41 లక్షల మంది ఇంటి నుంచి పని చేయడానికి దరఖాస్తు చేసుకున్నారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ ప్రభుత్వం చేస్తున్న సర్వేలో ఇంటి నుంచే పనిచేయడం కార్యక్రమానికి లక్షల మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఇంటి నుంచే పనిచేసే విధంగా ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న విషయం తెలిసిందే. ఏపీ ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు చేస్తున్న సర్వేలో 50 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశాలు కనపడుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా నెలరోజుల నుంచి వర్క్ ఫ్రం సర్వే చేయిస్తోంది. ఈ సర్వేలో 41,95,387 మంది తాము ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని తమ పేర్లను నమోదు చేసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందితో రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి చివరి వారం నుంచి ఈ సర్వే చేయిస్తోంది. 18 నుంచి 50 ఏళ్ల వయస్సు మధ్య గల ఉన్న వారి నుంచి సిబ్బందిచేత అభిప్రాయాలను స్వీకరించడంతో పాటు దరఖాస్తులు కూడా పూర్తిచేయిస్తోంది. విద్యార్హత ఏమిటీ? ప్రస్తుతం పనిచేస్తున్నారా? లేదా?, పనిచేస్తే ఇంటి నుంచి చేస్తున్నారా?, ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తి ఉందా?, అందుకు ఇంటర్‌నెట్ కనెక్షన్ ఉందా?,ఇంటిలో సరైన స్థలం ఉందా? వంటి అంశాలపై అభిప్రాయాలను సచివాలయ సిబ్బంది సేకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,22,66,727 హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఉన్న 2,69,15,087 మందిని ఈ సర్వేలో భాగస్వామ్యులను చేస్తోంది. వీరిలో ఇప్పటి వరకు 1,65,66,434 మంది ని సర్వే చేయగా 41,95,387 మంది తాము ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని దరఖాస్తు చేసుకున్నారు. అయితే పనికి దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువగా డిగ్రీ, ఆపైనే ఉన్నవారు ఉండటం గమనార్హం. ఇంజనీరింగ్ చదివిన వారు 4,73,372 మంది ఉన్నారు. డిగ్రీలో కామర్స్ చదివిన వారు 1,82,0089 మంది,ఆర్ట్స్ చదివాన వారు 1,62,573 మంది, ఇతర కోర్సులు చేసిన వారు 7,56,379 మంది ఉన్నారు. పిజి చదివిన వారు 2,67,625 మంది ఉండగా, పిహెచ్‌డి చేసిన వారు 5,586 మంది, లా చదివిన వారు 4583 మంది, ఇతరులు 1,36,854 మంది ఉన్నారు.డిప్లొమో, ఇతర అర్హత కలిగిన వారు 2,13,426 మంది ఉన్నారు. వీరు కాకుండా 18,45,068 మంది ఇంటర్, టెన్త్ చదివాన వారు ఉన్నారు. సర్వేలో ఇప్పటి వరకు 41,95,382 మంది ఇంటి నుంచి పనిచేస్తామని ఆసక్తి చూపారు. అయితే ప్రభుత్వం వీరికి పని ఎలా కల్పిస్తుందో వేచిచూడాల్సి ఉంది. మొత్తం 2,69,15,087 మందిలో 1,65,66,434 మంది నుంచే అభిప్రాయాలు తీసుకున్నారు. ఇంకా 1,03,48,653 మందికి సర్వే చేయాల్సి ఉంది. 52,876 మందికి మాత్రమే ఇంటి నుంచి పనిచేసే అవకాశం ప్రస్తుతం ఉన్నట్లు రాష్ట్రప్రభ్రుత్వం తేల్చింది. సర్వే పూర్తయ్యేనాటికి దరఖాస్తుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. సర్వే పూర్తయితే అదనంగా మరో 10 నుంచి 15 లక్షల మంది దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అంటే మొత్తంగా 50 నుంచి 55 లక్షల మంది ఇంటి నుంచి పనిచేసేందుకు ఆసక్తిగా ఎదురుచూసే అవకాశం ఉంది. ఇంత పెద్దమొత్తంలో వచ్చిన దరఖాస్తు దారులకు ఉపాధి ఎలా చూపిస్తారనేది ప్రభుత్వానికి పెద్ద ప్రశ్నగా మారే అవకాశం ఉంది.

# టీటీడీ భక్తులకు మెరుగైన సేవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలదించాలని టిటిడి పాలకమండలికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. సామన్య భక్తులకు పెద్ద పీట వేయాలని కోరారు. తిరుమల తిరుపతి దేవస్థానంపై ముఖ్యమంత్రి ఈరోజు టిటిడి పాలకమండలి సభ్యులతో సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న చర్యలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో భవిష్యత్లో చేపట్టే చర్యలపై టీటీడీ పెద్దలతో సీఎం సమీక్ష జరిపారు. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమాయాలతో పాటు సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వారి అభిప్రాయాలపైనా చర్చకు వచ్చింది. శ్రీవారి లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదంలో తీసుకువచ్చిన మార్పులపై నివేదికను సీఎం చంద్రబాబుకు టీటీడీ ఇచ్చింది. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లు, అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, శ్రీ పద్మావతీ అమ్మవారి దేవాలయం అభివృద్ధి ప్రణాళిక, అమరావతిలోని శ్రీవారి దేవాలయం అభివృద్ధి పనులు వంటి అంశాలపై సమీక్షలో చర్చించారు. తిరుమల ప్రతిష్ట పెంచడం, తిరుమల క్షేత్రాన్ని భక్తులకు మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించి వివరాలను టీటీడీ అధికారులను అడిగి తెలుసుకున్నారు ముఖ్యమంత్రి. రాష్ట్రం వెలుపల ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై సీఎంకు నివేదిక సమర్పించింది టీటీడీ. అనంతరం చంద్రబాబు భక్తుడికి, భగవంతుడికి అనుసంధానకర్తగా టిటిడి పాలకమండలి పనిచేయాలని కోరారు.

## సింహాచలం స్వామి చందనోత్సవానికి

# హోమ్‌మంత్రి అనితకు ఆహ్వానం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలోని సింహాచలం క్షేత్రంలో ఈ నెల 8న జరిగే వార్షిక తిరు కల్యాణోత్సవం, 30న జరిగే అప్పన్న స్వామి నిజరూప దర్శనం చందనోత్సవాలకు హాజరు కావాలని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితని ఆలయ ఈవో కొమ్ముల సుబ్బారావు ఆహ్వానించారు. బుధవారం విజయవాడలోని హోంమంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి ఆమెకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అప్పన్నస్వామి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రాలను ఆలయ ఈవో హోంమంత్రికి అందజేశారు.

# వక్ఫ్ సవరణ బిల్లుకు టీడీపీ మద్దతు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కిరణ్ రిజిజు లోక్సభలో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెట్టారు. దీనిపై చర్చకొనసాగుతున్నది.. ఈ బిల్లుకు తెలుగుదేశం పార్టీ మద్దతు ప్రకటిం చింది.. ఆ పార్టీ సభ్యుడు ఎంపీ కృష్ణ ప్రసాద్ టెన్నేటి ఈ బిల్లుపై తమ స్టాండ్ గురించి ప్రస్తావించారు. వక్ఫ్ కు రూ. 1.2 లక్షల కోట్లకు పైగా ఆస్తులు ఉన్నాయని అన్నారు. ఈ ఆస్తులు దుర్వినియోగానికి గురయ్యాయని తెలిపారు. ఈ ఆస్తిని ముస్లింల సంక్షేమం కోసం, మహిళల సంక్షేమం కోసం ఉపయోగించాలని తమ పార్టీ కోరుతోందన్నారు. దీనిని మెరుగుపరచాల్సిన అవసరం ఉందని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. జేపీసీని డిమాండ్ చేసిన మొదటి పార్టీ తమదే అని లోక్ సభలో స్పష్టం చేశారు. 97 లక్షలకు పైగా కమ్యూనికేషన్లు జరిగాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ బిల్లు 14 సవరణలతో వచ్చిందని.. తమ పార్టీ మూడు సూచనలు ఇచ్చిందన్నారు. ముస్లింల ప్రయోజనాలను కాపాడే మూడు సూచనలను ఆమోదించారన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లింల సంక్షేమం, అభ్యున్నతికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు కూర్పును నిర్ణయించడానికి, నియమాలను రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు స్వేచ్ఛ ఇవ్వాలని తాము కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తాము వక్ఫ్ సవరణ బిల్లును మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

## విశాఖలో ప్రేమోన్మాది ఘాతుకంపై

# సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి


**బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో యువతిపై ప్రేమోన్మాది దాడిలో ఒకరు ప్రాణాలు కోల్పోవడం, మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దాడిని అడ్డుకునే ప్రయత్నంలో నిందితుడి చేతిలో యువతి తల్లి నక్కా లక్ష్మి ప్రాణాలు కోల్పోవడం విచారకరం అన్నారు. ఈ ఘటనపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న యువతి ఆరోగ్య పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

## ముస్లింల మతస్వేచ్ఛను

# హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. దేశంలో మైనార్టీలను అణిచివేసే కుట్రలో భాగంగా ఈ సవరణ బిల్లు వస్తుందని, రాజ్యాంగ వ్యతిరేక బిల్లు ప్రవేశపెడుతున్న నేడు బ్లాక్ డే గా చరిత్రలో నిలిచిపోతుందన్నారు. దేశ వ్యాప్తంగా ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే నియంత మోడీ అజెండాగా ఉందన్న ఆమె దేశ చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపోయే ఒక చర్య అన్నారు. ఈ బిల్లు ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం కోసమే ఈ పన్నాగం పన్నుతున్నారని, దేవుడికి ఇచ్చిన ఆస్తిని కాజేసి మోడీ బినామీలకు, మోడీ దోస్తులకు వక్ఫ్ ఆస్తులను దారాదత్తం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశంలో 20 కోట్ల మంది ముస్లింలు ఆందోళనలు చేస్తున్నా, వారి వేదన వినకుండా బిల్లును చట్టసభల్లో ప్రవేశపెట్టడం ప్రజాస్వామ్య విద్రోహ చర్య అని విమర్శించారు. వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోకపోవడం మోడీ నియంతృత్వ విధానానికి నిదర్శనంగా తెలిపారు. వక్ఫ్ ఆస్తుల పర్యవేక్షణ కలెక్టర్లకు అప్పగించడం, వక్ఫ్ బోర్డులో అన్యమత సభ్యులను నియమించడం, వక్ఫ్ ఆస్తులు 12 ఏళ్ళుగా ఎవరి అధీనంలో ఉంటే వారివే అనడం, 300 ఏళ్ల క్రితం నాటి ఆస్తులకు ఇప్పుడు డాక్యుమెంట్‌లు అడగడం, వక్ఫ్ బోర్డుకి భూములు వితరణ చేయాలంటే 5 ఏళ్లు ఇస్లాం ధర్మాన్ని ఆచరించాలని నిబంధన పెట్టడం అంటే ముస్లింల మనోభావాలను దెబ్బతీసే వ్యతిరేక చర్యలేనన్నారు. మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ, జనసేన పార్టీలు మద్దతు పలకడం దారుణమ్ని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత శోచనీయం అని, టీడీపీ సెక్యులర్ పార్టీ ముసుగు తొలిగిందన్నారు. చంద్రబాబు మోసం మరోసారి బయటపడిందన్నారు. ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇచ్చి, వక్ఫ్ ఆస్తులను కాపాడుతామని హామీలు ఇచ్చి, మరోపక్క పార్లమెంట్ లో సవరణ బిల్లుకు మద్దతు పలకడం పచ్చి మోసం కాదా అని ప్రశ్నించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని విప్ జారీచేసిన చంద్రబాబు ఒక ముస్లిం ద్రోహిగా మిగిలిపోయారన్నారు.



## సంచార జాతుల అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం

అమరావతి : రాష్ట్రంలో ఎంబీసీ కులాల అభివృాఎద్ధికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో ఉన్నారని, ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు అందజేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎంబీసీలకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చనున్నట్లు తెలిపారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఎంబీసీ కుల సంఘాల నాయకులతో మంత్రి సవిత భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ఆ కులాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి విజయంలో ఎంబీసీ కులాలు ముఖ్యపాత్ర పోషించాయన్నారు. సంచార జాతులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృాఎద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. సమావేశంలో తన దృాఎష్టికి తీసుకొచ్చిన ప్రతి అంశాన్నీ సీఎం చంద్రబాబుకు వివరిస్తానన్నారు. ఎంబీసీ సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో సంచార జాతులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టంచేశారు. సంచార జాతులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులు మంజూరు చేస్తామన్నారు. కుల ధ్రువీకరణ పత్రాల జారీలో ఉన్న ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కళాకారులకు పెన్షన్ల మంజూరు విషయమై సీఎం చంద్రబాబు దృాఎష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. సంచార జాతుల పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్లో అడ్మిషన్లు కల్పిస్తామన్నారు. ఆదరణ పథకంలో భాగంగా సంచార జాతులకు అవసరమైన పరికరాలు సమకూర్చుతామన్నారు.


బెగ్గింగ్ నిర్మూలనే చంద్రబాబు ధ్యేయం

రాష్ట్రంలో బెగ్గింగ్ అనే మాటే వినబడకూడదని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు. అందుకోసమే ఎంబీసీకి చెందిన సంచార జాతులతో స్వయం ఉపాధి పథకాల్లో భాగంగా యూనిట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.

# సీబీఎన్ పి4 ఏ రిలయన్స్ సీబీజి : నారా లోకేష్

- పేదరికం లేని ప్రకాశం జిల్లా మా లక్ష్యం...సాధించి తీరుతాం
- అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే మా సింగిల్ టార్గెట్
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాంలి
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేస్తా
- రిలయన్స్ సీబీజి ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలు
- తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను.. రెడ్‌బుక్‌లోకి ఎక్కిస్తా
- కనిగిరిలో రిలయన్స్ సీబీజి ప్లాంట్‌కు మంత్రి లోకేష్ భూమిపూజ
- కనిగిరి అభివృద్ధిలో ఎమ్మెల్యే ఉగ్ర పాత్ర కీలకం
- నెరవేరునున్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహరెడ్డి కల
- కనిగిరి ప్రాంతానికి రిలయన్స్ రాకపై ఎమ్మెల్యే ఉగ్ర కృషికి జననీరాజనం





సూర్య ప్రతినిధి, ఒంగోలు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

సిబిజి హబ్‌గా మారనున్న కనిగిరి!

ఆంధ్రప్రదేశ్‌లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. దీని ద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడప లో 5 లక్షల ఎకరాల భీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సిబిజి ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లా లో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరి లో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సిబిజి ప్లాంట్ హబ్‌గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు గారు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే

2019 నుండి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూసారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేసారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బిసి, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేసారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేసా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని ఇప్పటి వరకూ ఆ సైడ్ నుండి సౌండ్ లేదు. దేశం లో ఏ పార్టీ చేయని సాహసం మేం చేసాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టిడిపి. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే .. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సిబిఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుండే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జిడి నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

సిబిఎన్ బ్రాండే మా ధైర్యం!

మొన్నే ఢిల్లీ లో ఒక ఇంటర్వ్యూ కి వెళ్ళా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడు కి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్టిపిసి, ఆర్సీలార్ మిట్టల్, బిపిసిఎల్, టాటా పవర్, టిసిఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చెయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

రిలయన్స్‌తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం

రిలయన్స్ ఫౌండర్ ఛైర్మెన్ ధీరూభాయ్ అంబానీ గారితో చంద్రబాబు గారికి మంచి అనుబంధం ఉంది. జాం నగర్లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు గారు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీ గారితో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ గారు టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మెన్ ముకేష్ అంబానీ గారితో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేష్ అంబానీ గారిని, అనంత్ అంబానీ గారిని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ గారిని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు... స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను, కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేష్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.


కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం.

కనిగిరి నియోజకవర్గంలోనే 50ప్లాంట్లు

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సిబిజి ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి వంద సిబిజి ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అవిశ్రాంతంగా పనిచేశారు. కనిగిరి ప్రజలకోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషిచేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ట్రాన్స్‌కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, 20సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి పర్యటనపై సిఎస్ ప్రాధమిక సమీక్ష



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి ప్రజా రాజధాని నిర్మాణ పనులను పున:ప్రారంభించడంతో పాటు పలు ఇతర అభివృాఎద్ధి పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవాలకు ఈనెలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి అమరావతికి రానున్న నేపధ్యంలో అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ప్రాధమిక సమీక్ష నిర్వహించారు.ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తి స్థాయిలో ఏర్పాట్లపై సమీక్షించడం జరుగుతుందని ఈలోగా సంబంధిత శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లపై ఇప్పటి నుండే పూర్తి స్థాయిలో దృాఎష్టి పెట్టాలని సిఎస్ అధికారులను ఆదేశించారు.ఇటీవల పి-4 కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రాంతంలోనే ప్రధాని పర్యటన కార్యక్రమం ఉండే విధంగా ఆప్రాంతాన్ని 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో చదును చేయడంతో పాటు తగిన పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేయాల్సి ఉందని ఆదిశగా ఇప్పటి నుండే తగిన కసరత్తు మొదలు పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ సూచించారు.

డిజిపి, సిఆర్డిఏ అధికారులు,గుంటూరు జిల్లా కలక్టర్,ఎస్పి,వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ వీర పాండియన్ తదితర అధికారులు వెంటనే ఆప్రాంతాన్ని సందర్శించి ఒక సమగ్ర నివేదికను సిద్దం చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు.

అంతేగాక గతంలో రాష్ట్రంలో ప్రధానమంత్రి పర్యటనలో చురుగ్గా పనిచేసిన అధికారుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించేందుకు ఆయా అధికారుల జాబితాను సిద్ధం చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ప్రస్తుత వేసవి దృాఎష్ట్యా కార్యక్రమానికి వచ్చే వివిఐపి,విఐపిలు,ప్రజలు తదితరులు అందరికీ తగిన పూర్తి వసతులు కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాల్సి ఉందని చెప్పారు.ప్రధాని పర్యటన ఖరారు కాగానే పూర్తి స్థాయిలో మరొక సారి శాఖల వారీ ఏర్పాట్లపై సమీక్షించడం జరుగుతుందని ఈలోగా తగిన ప్రాథమిక కసరత్తు ప్రారంభించాలని సిఎస్ విజయానంద్ పునరుద్ఘాటించారు.

రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ గతంలో అమరావతి రాజధాని నిర్మాణానికి శంఖుస్థాపన చేసేందుకు ప్రధానమంత్రి వచ్చినవుడు వివిధ పనుల నిర్వహణ,పర్యవేక్షణకు అధికారులు,మంత్రులు తదితరులతో పలు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అదే రీతిలో ఇప్పుడు కూడా కమిటీలు వేయాల్సి ఉందని చెప్పారు.

ఈసమావేశంలో మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, సిఆర్డిఏ కమీషనర్ కె.కన్నబాబు,ఐజి ఎస్పిఎఫ్ హాఫీజ్ అరీఫ్,సిఆర్డిఏ అదనపు కమీషనర్లు ప్రవీణ్ చంద్,నవీన్,వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ వీరపాండియన్ పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా డిజిపి హరీశ్ కుమార్ గుప్త,ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావు,ఎన్టిఆర్,గుంటూరు జిల్లాల కలక్టర్లు లక్ష్మీష,నాగలక్ష్మి,ఎస్పి తదితర అధికారులు పాల్గొన్నారు.

## 44 బార్లు ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ధతిలో కేటాయింపు

దరఖాస్తుకు ఈ నెల 7 చివరి తేదీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యం అమ్మకాలు.. ఆదాయం పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు వరుస నిర్ణయాలు తీసు కొంటున్నారు. ఇప్పటికే ఏపీలో కొత్త మద్యం పాలసీ అమలు చేస్తున్నారు. తెలంగాణలో మద్యం ధరల పెంపు పైన ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడ లేదు. ఇదే సమయంలో బార్ల విషయం లో రెండు రాష్ట్రాల ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.

బడ్జెట్ ప్రతిపాదనలకు అనుగుణంగా ఆదాయం సమకూర్చుకునేందుకు ఆ శాఖ కసరత్తు మొదలు పెట్టింది. తాజా నిర్ణయంతో ఏపీలో ఎక్సైజ్ శాఖ తాజాగా రాష్ట్రంలో 44 బార్లకు ఈ-వేలం నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రంలో లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బిడ్ అమౌంట్ చెల్లిం చని బార్లను ఈ-వేలం ద్వారా ఔత్సాహికులకు కేటాయించేందుకు మద్యనిషేధ, అబ్కారీ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 44 బార్లను ఈ-వేలం, ఆన్ లైన్ లాటరీ పద్ద తిలో కేటాయిస్తారు. బార్ల లైసెన్సులు తీసుకునేందుకు ఆసక్తి గల వారు ఏప్రిల్ 1 నుంచి ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7తో ఈ ప్రక్రియ ముగుస్తుంది, అదే విధం గా.. అభ్యర్థులు తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుమును ఏప్రిల్ 8లోగా చెల్లించాల్సి ఉంటుంది. జనాభా ఆధారంగా 50వేల జనాభా ఉంటే రూ.5 లక్షలు, 50వేలు- 5 లక్షల జనాభా వరకు రూ.7. 5లక్షలు, 5 లక్షలకు పైగా జనాభా ఉంటే రూ.10లక్షలుగా దరఖాస్తు రుసుములు నిర్ణయించారు. ఆన్లైన్ ప్రక్రియ ద్వారా అధిక మొత్తంలో పాడుకున్న అభ్యర్థికి ఏప్రిల్ 9న బార్ కేటాయిస్తారు. ప్రాంతాల వారీగా బార్ల వివరాలు, ఆఫ్ సెట్ ధరలు, గెజిట్ నోటిఫికేషన్ వివరాలు ఎక్సైజ్ శాఖ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.

## రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ను అన్ని రంగాల్లో అభివృాఎద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృాఎషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
PILER
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
03.07.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, D/No. 2459/1-1,
Padmavathi Nagar, Piler,
Annamayya District, Andhra Pradesh State,
Pin - 517214.
Phone No - 08584241541, 09188903934,
08138909730.
Email id - mgpil1586@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# 11 నెలల పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయి

- విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారు
- పారదర్శకతకు పాతరేశారు
- కూటమి పాలనపై ధ్వజమెత్తిన : జగన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజకీయాలలో విలువలు, విశ్వసనీయత ఉండాలని గట్టిగా నమ్మిన వ్యక్తిని నేను అని వైసీపీ అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్న మావేశం అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగిచారు. ఇటీవల 57 చోట్ల ఉపఎన్నికలు జరిగితే 39 చోట్ల వైయస్సార్సీపీ గెలిచిందని, వైయస్సార్సీపీ కార్యకర్తలు గొప్ప తెగింపుతో గెలిపించారన్నారు. కూటమి ప్రభుత్వ బెదిరింపులు, ప్రలోభాలకు తలొగ్గలేదన్నారు. ఈ సందర్భంగా స్దానిక సంస్థల ప్రతినిధులను జగన్ ప్రశంసించారు. కూటమి ప్రభుత్వానికి బుద్ధి, జ్ఞానం లేవని, సంఖ్యాబలం లేకపోయినా పోటీకి దిగారన్నారు. 11 నెలల పాలనలో సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ గాలికెగిరిపోయాయని విమర్శించారు. మేనిఫెస్టో హామీలు మోసాలుగా మిగిలాయి. చంద్రబాబు ప్రతి అడుగులోనూ మోసం, అబద్దాలు కనిపిస్తున్నాయన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాలను నాశనం చేశారన్నారు. పారదర్శకతకు పాతరేశారని కూటమి పాలనపై ధ్వజమెత్తారు. ఉపఎన్నికల్లో అడుగడుగునా అధికార పార్టీ అరాచకాలు చేసిందన్నారు. పోలీసుల అండతో అక్రమాలు జరిపారన్నారు. కష్ట సమయంలో కార్యకర్తలు చూపిన నిబద్ధతకు హేట్సాఫ్ అన్నారు. మీ జగన్ మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాడన్నారు. రాబోయే రోజులు మనవే, వైయస్సారీపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. జగన్ 2.0లో కార్యకర్తలకు తోడుగా ఉంటారన్నారు. మీకు మాట ఇస్తున్నా, ర్టీ శ్రేణులకు శ్రీ వై యస్ జగన్ భరోసా ఇచ్చారన్నారు. మాట మీద నిలబడే పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. తమ కోసం తపించే గుండె రావాలని కోరుకుంటున్నారు. కార్యకర్తలకు శ్రీ వైయస్.జగన్ దిశా నిర్దేశం చేశారు. వ్యవసాయం గురించి అందరికీ తెలిసిందే. ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లేదు. రైతన్న పూర్తిగా దళారులకు అమ్ముడుపోయి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టుబడి సహాయం కింద జగన్ పీఎం కిసాన్ తో కలిపి రూ.13,500 ఇస్తున్నాడు. మేం వస్తే పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామని నమ్మబలికాడు. చంద్రబాబు వచ్చిన తర్వాత జగన్ ఇచ్చిన అమౌంట్ లేదు. బాబు ఇస్తామన్నది కూడా లేదు. మరోవైపు ఆర్బీకేలన్నీ నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటలబీమా పూర్తిగా ఎత్తివేశాడు. ఇన్ పుట్ సబ్సిటీ లేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద డబ్బులు లేకపోగా.. వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేనిపరిస్థితుల్లో రాష్ట్రం ప్రయాణం చేస్తోంది.

మరోవైపు వాలంటీర్ వ్యవస్థ లేదు. పారదర్శకత లేదు. స్కీములూ లేవు. ఉన్నదల్లా రెడ్ బుక్ రాజ్యాంగమే. విచ్చల విడిగా అవినీతి జరుగుతోంది. పోలీసులను అధికార పార్టీ కాపలాదారులుగా వాడుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని దారుణమైన పరిస్థితుల్లో నడిపిస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్ లో 48 స్థానాలు మనం గెలిస్తే వాళ్లు ఒక్కటే గెలిచారు.అక్కడ ఈ మధ్య కాలంలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు జరిగితే... మన కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులు అడ్డుకుని, కార్పొరేటర్లు, ఎమ్మెల్సీని పోలీసుల ఆధ్వర్యంలోనే కిడ్నాప్ చేశారు.ఇలా చేయడానికి సిగ్గు ఉండాలి. విశాఖపట్నంలో ఉన్న 98 స్థానాలకు 56 స్థానాలకు పైగా వైయస్సార్సీపీ గెలిచింది.ప్రజాస్వామ్యయుతంగా వైయస్సార్సీపీ మేయర్ ఉంటే, అక్కడా అవిశ్వాస తీర్మానం పెట్టారు. మన కార్పొరేటర్లను క్యాంపులోనికి తీసుకున్నాం. వారు క్యాంపులకు పోతే వాళ్ల ఇళ్లకు పోలీసులు వచ్చి.. మీ భర్తలు ఎక్కడున్నారో చెప్పకపోతే మిమ్మల్ని స్టేషన్ కి తీసుకుపోతామని బెదిరిస్తున్నారు. బుద్ధి, జ్ఞానం ఉన్నవాళ్లు ఎవరైనా పోలీసులను ఈ మాదిరిగా వాడుకుంటారా? అని ప్రశ్నించారు.

అనంతరవురం జిల్లా రామగిరి మండలంలో పదికి తొమ్మిది స్థానాలు మనవి.వాళ్లు ఒక్కటే గెలిచారు. సంఖ్యాపరంగా చూస్తే మనమే గెలవాలి. కానీ అక్కడ ఎస్ ఐ పోలీసు ప్రొటెక్షన్ ఇచ్చినట్లు నమ్మించి...మన తొమ్మిది మంది ఎంపీటీసీలను ఆయనే కిడ్నాప్ చేశాడు. వీడియో కాల్ లో అక్కడ లోకల్ ఎమ్మెల్యేతో మాట్లాడిస్తున్నాడు. అయినా మన ఎంపీటీసీలు వినకపోవడంతో మండల కేంద్రంలో వీళ్ళను నిర్భంధించి బైండోవర్ కేసులు పెడుతున్నాడు. దీనిపై మన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అంతటితో ఆగకుండా ఆ మండలంలో భయం రావాలట... అందుకోసం లింగమయ్య అనే బీసీలీడర్ ని హత్య చేశారు. పోలీసుల సమక్షంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతి నియోజకవర్గంలో ఇలాంటి చర్యలు చేయిస్తున్నాడు. ఇదా ప్రజాస్వామ్యం. స్వయంగా చంద్రబాబు సొంత నియోజకవర్గంలోని రామకుప్పంలో 16కి 16ఎంపీటీసీలు మనం గెలిచాం. అక్కడ ఎంపీపీ పోస్టు మనకి రాలేదు.6 మందిని ప్రలోభపెట్టగా..మిగిలిన వాళ్లు మనవాళ్లే. అక్కడ మనవాళ్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసులే అడ్డుకుని... కౌంటింగ్ దగ్గరకు పంపించకుండా చంద్రబాబు ఆపించాడు. అక్కడ కోరమ్ లేకపోయినా 6 మందే ఉన్నా వాళ్ల మనిషే గెలిచినట్లు డిక్లేర్ చేశాడు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చుని ఎంపీపీ స్ధానంలో బలం లేకపోయినా వ్యవహరిస్తున్న తీరు ఇది.

కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గం గోపవరంలో ఉప సర్పంచ్ ఎన్నికలు చూస్తే.. మనం 19 గెలిస్తే... వాళ్లు నలుగురిని ప్రలోభపెట్టారు. మన 15 మందిని పోలీసులే బందోబస్తు ఇస్తామని తీసుకుని పోయి... టీడీపీ సభ్యులున్న చోట విడిచిపెట్టారు.అంటే టీడీపీ వాళ్లు దౌర్జన్యం చేయమని వదిలేశారు. కౌంటింగ్ హాల్ లోకి వెళితే మన వాళ్లను లోపలకి పంపించరు కానీ.. వాళ్లను పంపిస్తారు. అక్కడ నకిలీ వార్డు మెంబర్లతో ఐడీ కార్డులు తయారు చేశారు. అదే విషయం ఎన్నికల అధికారికి చెబితే అప్పుడు ఎన్నిక వాయిదా వేశారు. మరలా రెండో రోజు ఎన్నికలకు పిలిచి... ఎన్నికల అధికారికి గుండెపోటు అని వాయిదా వేశారు. బలం లేనప్పుడు ఇలాంటివన్నీ చేస్తున్నారు. ఇక తుని నియోజకవర్గంలో 30కి 30 మనమే గెల్చాం. వాళ్ల దగ్గర బలం లేదు. అయినా వైస్ చైర్మన్ పోస్టు వాళ్లకే కావాలని అడ్డంకులు సృాఎష్టించి, వాయిదాల మీద వాయిదాలు వేశారు. చివరకు మున్సిపల్ చైర్మన్ మహిళను బెదిరించి.. రిజైన్ చేయించేటట్టు చేశారు.

ఇలాంటి దిక్కుమాలిన అబద్ధాలు, మోసాలతో రాష్ట్రంలో ప్రభుత్వం పాలన చేస్తున్నాడు. ఇలాంటి పాలన పోయి మరలా మాట చెబితే ఆ మాట మీద నిలబడే పాలన రావాలని, ప్రజలకు ఏదైనా సమస్య వస్తే ఆ సమస్యలను చూసి తపించే గుండె ఉండే మంచి పాలన రావాలని ప్రజలందరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో వైయస్సార్సీపీకి చెందిన నా అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు నాకు అండగా నిలబడుతున్నందుకు మీ అందరికీ మరొక్కసారి హేట్సాఫ్ చెబుతున్నాను.

భారతదేశం , చైనా మధ్య సంబంధాలు ప్రపంచ రాజకీయాల్లో అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి. ఇరు దేశాలు 75 సంవత్సరాలుగా దౌత్య సంబంధాలను కొనసాగిస్తున్నాయి, ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్పింగ్ స్నేహపూర్వక సందేశాన్ని పంపారు. ఈ సందేశంలో, భారత్-చైనా సంబంధాలు "ఏనుగు-డ్రాగన్ టాంగో"లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భారతదేశం, చైనా మధ్య సంబంధాలు అనేక దశలను దాటాయి. 1950లో చైనా పీపుల్స్ రిపబ్లిక్ను భారతదేశం గుర్తించింది, అప్పటి నుండి స్నేహపూర్వక సంబంధాలు కొనసాగాయి. అయితే, 1962లో సరిహద్దు వివాదాల కారణంగా యుద్ధం జరిగింది, ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచింది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల తర్వాత, ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్లిష్టమయ్యాయి. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఈ ఉద్రిక్తతలను తగ్గిం చడానికి చర్చలే మార్గమని పేర్కొన్నారు. ఇరు దేశాల నాయకులు స్నేహపూర్వక సంబంధాలను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్నారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన సందేశంలో, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కాపాడేందుకు కలిసి పనిచేయాలని సూచించారు.

అయితే గతంలో మాత్రం భారతదేశం మరియు చైనా మధ్య సంబంధాలు

## భారత్ ,చైనా ఒకటవుతున్నయా?

చారిత్రాత్మకంగా గణనీయమైన ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. రెండు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా సరిహద్దు వివాదాలు, భౌగోళిక-రాజకీయ వ్యూహాలు, వాణిజ్య పోటీ, ఇతర దేశాలతో ఉన్న సంబంధాలు వంటి అంశాలు ఈ సంబంధాలను క్లిష్టంగా మార్చాయి. 1950లో చైనా పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా గా ఏర్పడిన తరువాత, భారతదేశం తొలిసారిగా చైనాను గుర్తించిన దేశాల్లో ఒకటిగా నిలిచింది. అప్పటి భారత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ "హిందీ-చీని భాయ్ భాయ్" అనే నినాదంతో చైనాతో స్నేహపూర్వక సంబంధాలను అభివృద్ధి చేయాలని ప్రయత్నించారు. అయితే, 1959లో దలైలామా భారతదేశానికి రావడం, చైనా ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఇదే సమయంలో, అక్సాయ్ చిన్ ప్రాంతంపై వివాదం ప్రారంభమైంది. చైనా, ఈ ప్రాంతాన్ని తమదిగా ప్రకటించుకోవడంతో భారత్-చైనా మధ్య సంబంధాలు మరింత ఉద్రిక్తమయ్యాయి. మరియు అరుణాచల్ ప్రదేశ్ (తప్పుడు నామకరణలో "దక్షిణ తిబెట్")ను తమదిగా పేర్కొంది. భారత సైన్యం, సరిహద్దు ప్రాంతాలలో కొత్త స్థావరాలను ఏర్పరచడంతో, చైనా దీన్ని ఆక్రమణగా భావించింది. చైనా అధ్యక్షుడు మావో జెదోంగ్ అప్పటి అంతర్జాతీయ రాజకీయాలను ఉపయోగించుకొని భారత్పై దాడికి సిద్ధమయ్యారు. 1962 అక్టోబర్ 20న, చైనా సైన్యం ఆకస్మికంగా భారతదేశంపై దాడి చేసింది. భారత సైన్యం సరైన సన్నాహం లేకుండా ఉండటం వల్ల తీవ్ర నష్టం జరిగింది. నవంబర్ 21, 1962న చైనా యుద్ధాన్ని నిలిపివేసి, అక్సాయ్ చిన్ ప్రాంతాన్ని ఆక్రమించుకుంది. ఈ యుద్ధం భారతదేశం చైనా పట్ల నమ్మకాన్ని పూర్తిగా కోల్పోయేలా చేసింది. 1967లో, సిక్కింలోని నాథులా మరియు చోలా ప్రాంతాల్లో భారత-చైనా సైన్యాల మధ్య ఘర్షణ జరిగింది. ఈసారి భారతదేశం ఘాటుగా స్పందించడంతో చైనా వెనుకడుగు వేసింది. ఈ సంఘటన తరువాత, భారత-చైనా సరిహద్దులో 1975 వరకు పెద్దగా సమస్యలు ఏర్పడలేదు. 1975లో, చైనా సైన్యం సిక్కింలోని తవాంగ్ వద్ద భారత సైనికులను హత్య చేసింది. ఇది భారత-చైనా సరిహద్దులో గల్వాన్ లోయ ఘటనకు ముందు జరిగిన చివరి సైనిక ఘర్షణ.

1987లో, భారతదేశం అరుణాచల్ ప్రదేశ్ను అధికారిక రాష్ట్రంగా ప్రకటించడంతో, చైనా దీన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. చైనా, ఈ ప్రాంతాన్ని "సదరన్ తిబెట్" అని పేర్కొంటూ భారతదేశ సరిహద్దులను అంగీకరించలేదు. అయితే, ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 1988లో చైనాతో శాంతి చర్చలు ప్రారంభించి, తిరిగి కొన్ని సంబంధాలను మెరుగుపరిచే ప్రయత్నం చేశారు. 1993లో, భారతదేశం-చైనా మధ్య లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ ఒప్పందం కుదిరింది. 1996లో, సరిహద్దులో ఆయుధ వినియోగాన్ని తగ్గించేందుకు రెండో ఒప్పందం కుదిరింది. అయితే, చైనా తరచూ సరిహద్దు ఉల్లంఘనలను కొనసాగిస్తూ వచ్చింది. 2017లో భూటాన్-చైనా-భారతదేశం సరిహద్దులో డోక్లాం ప్రాంతం వివాదాస్పదంగా మారింది. చైనా ఇక్కడ రహదారి నిర్మించేందుకు ప్రయత్నించగా, భారత సైన్యం దాన్ని అడ్డుకుంది. 73 రోజులపాటు రెండు దేశాల సైనికులు ముఖాముఖి నిలిచాయి. చివరికి భారతదేశం కఠినంగా ప్రతిస్పందించడంతో, చైనా వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. 2020లో, లదాఖ్లో గల్వాన్ లోయ వద్ద భారత-చైనా సైనికులు ఘర్షణకు దిగారు. ఈ ఘటనలో భారతదేశం 20 మంది జవాన్లను కోల్పోగా, చైనా భారీ నష్టాలను చవిచూసింది. 1962 తరువాత ఇదే భారత-చైనా మధ్య అతిపెద్ద ఘర్షణ. ద భారత-చైనా సంబంధాలు ఇప్పటికీ ఉద్రిక్తంగా ఉన్నాయి. భారతదేశం, క్వాడ్ (భారతదేశం, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ కూటమి)తో కలిసి పనిచేస్తుండటాన్ని చైనా వ్యతిరేకిస్తోంది. వన్ బెల్ట్ వన్ రోడ్ ప్రాజెక్ట్లో భారతదేశం భాగం కాకపోవడం చైనాను అసంతృప్తికి గురిచేసింది. అయితే, జిన్పింగ్ స్నేహపూర్వక సందేశంతో, కొత్త ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్, సరిహద్దులో కొత్త రహదారులు నిర్మించడం వల్ల భవిష్యత్తులో మరిన్ని సైనిక వివాదాలు తలెత్తవచ్చు. భారత్, చైనాకు వాణిజ్య పరంగా కీలక భాగస్వామి అయినప్పటికీ, "ఆత్మనిర్భర్ భారత్" ద్వారా చైనా ఉత్పత్తులను తగ్గించేందుకు కృషి చేస్తోంది. చైనా, పాకిస్థాన్కు మద్దతు ఇస్తూ భారతదేశ భద్రతకు ప్రమాదం కలిగించే చర్యలు చేపడుతోంది. భారతదేశం మరియు చైనా మధ్య రాజకీయ విభేదాలు ప్రధానంగా సరిహద్దు వివాదాలు, వ్యూహాత్మక రాజకీయ వ్యతిరేకత, వాణిజ్య పోటీ కారణంగా కొనసాగుతున్నాయి. గల్వాన్ ఘటన తర్వాత సంబంధాలు పూర్తిగా మారిపోయాయి. ఈ పరిస్థితుల్లో ఈ స్నేహ హస్తం అన్నది ఏ మేరకు ఆచరణలో సాధ్యమా అవుతుందో, చైనా ను భారత్ ఎంతవరకు నమ్మొచ్చో త్వరలోనే తేలుతుంది. భారత్ ,చైనా రెండు ప్రపంచంలోని సగం జిడిపి ఉన్న శక్తివంతమైన దేశాలు కనుక ఈ రెండు కలిస్తే అంతకన్నా శుభ సూచన ఇంకేం ఉంటుంది!

# యుద్ధ రంగాన్ని తలపిస్తున్న హెచ్‌సియు భూపోరాటం




- అడవిని తలపించేలా వందల ఎకరాల భూములు
- ఐటి కంపెనీలను ఏర్పాటుకు రంగంలోకి దిగిన ప్రభుత్వం
- భూములను తమకే వదిలెయ్యాలని విద్యార్థులు ఆందోళనలు
- అయినా చదును చేసేందుకు వందల్లో బుల్డోజర్లు
- పర్యావరణానికి అనూహ్యంగా దెబ్బతింటున్న వైనం


తేజస్వి
హైదరాబాద్


హైదరాబాద్ సెంట్రల్ యునివర్సిటీ వాతావరణం ఇప్పుడు యుద్ధ రంగాన్ని తలపిస్తుంది. ఒకపక్క తమ విద్యా సంస్థ భూమిని కాపాడుకోవాలని విద్యార్థులు, ఇంకో పక్క న్యాయ స్థానం నుండే ప్రత్యక్షంగా అనుమతి తెచ్చుకున్నామని ప్రభుత్వం, ఈ ఘర్షణతో తెలంగాణలో మరలా విద్యార్థి ఉద్యమం పురుడు పోసుకుంటూ ఉంది. నిజానికి ఇది ఈ విద్యార్థులు లేదా ఈ యునివర్సిటీ సమస్య మాత్రమేనా? అంటే కాదు అనే చెప్పాలి. ఎందుకంటే ఇది పర్యావరణ సమస్య కూడా కనుక. హైదరాబాద్ లో స్వచ్ఛమైన గాలిని ఇచ్చే లంగ్ స్పేస్ లు రెండున్నాయి. అందులో ఒకటి 390 ఎకరాల్లో కెబి ఆర్ పార్కు అయితే, రెండోది 1580 ఎకరాల్లో ఉండే హెచ్ సి యు. ఈ యునివర్సిటికి వందల ఎకరాల భూములు ఉండటం వల్లా, యునివర్సిటీ నగర నడిబొడ్డులో ఉండటం వల్లా, చాలా పెద్ద అడవినే ఈ యునివర్సిటీ తలపిస్తుంది. ఈ ప్రాంతంలో ఇప్పుడు ఈ లంగ్ స్పేస్ ఆపదలో పడింది. ఇప్పుడు హెచ్ సి యు కి చెందినా నాలుగు వందల ఎకరాల భూములను ప్రభుత్వం ఐటి కంపెనీలను ఏర్పాటు చేయడం కోసం దీన్ని ప్రైవేట్ పరం చేయడానికి ముందుకొచ్చింది. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని తమ విద్యా సంస్థల భూములను తమకే వదిలెయ్యాల ని విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. ఈ నాలుగు వందల ఎకరాల భూమిలో 734 రకాల చెట్లు, 220 పక్షి జాతులు, అనేక రకాల క్షీరదాలు,సరిసృపాలు ఉన్నాయి. కంచ గచ్చిబౌలి ప్రాంతం హైదరాబాదులోని కొన్ని మిగిలిన పట్టణ అడవుల్లో ఒకటి. ఇది 237 పక్షి జాతులు, చీమల, కుందేళ్లు, అడవి పందులు, ఇండియన్ స్టార్ టార్టాయిస్, ఇండియన్ రాక్ పైథాన్ వంటి అనేక జంతువులకు నివాసంగా ఉంది. ఈ భూమి అభివృద్ధి వల్ల ఈ పర్యావరణ సమతుల్యతకు నష్టం కలుగుతుంది. అంతే కాకుండా మన దేశంలో చట్టప్రకారం రక్షించబడే నక్షత్ర తాబేలు కూడా ఇక్కడ ఉంది. ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చదును చేసే కార్యక్రమం చేపట్టడంతో ఇప్పుడు ఈ అటవీ వాతావరణం అంతా ధ్వంసమవుతూ ఉంది. యూనివర్సిటీ భూమి తగ్గడం వల్ల భవిష్యత్తులో విద్యా , పరిశోధన విస్తరణకు అవరోధాలు ఏర్పడతాయి. ఇది విద్యార్థుల సౌకర్యాలు , పరిశోధన అవకాశాలను పరిమితం చేస్తుంది.

అసలు ఈ సమస్య ఉత్పన్నం కావడానికి గల కారణాలను గమనిస్తే, 1974లో యూనివర్సిటీ స్థాపన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి భూమిని కేటాయించింది. మొత్తం రెండు వేలకు పైగా ఎకరాల భూమి కేటాయించబడినా, కొన్ని భాగాల పై స్పష్టమైన యాజమాన్య పత్రాలు లేకపోవడం వల్ల భూ వివాదాలు ఉన్నాయి. ఈ 400 ఎకరాల భూమి పూర్తి స్థాయిలో యూనివర్సిటీ పేరు మీద రిజిస్టర్డ్ కాలేదు. 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐ ఎం జి భారత ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ సంస్థకు ఈ భూమిని కేటాయించింది. ఐ ఎంజి ఒప్పందం వివాదాస్పదమవ్వడంతో, 2006 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దానిని రద్దు చేసింది. దీనివల్ల, భూమి ప్రభుత్వ ఆధీనంలోకి తిరిగి వచ్చింది, కానీ యూనివర్సిటీకి అప్పగించలేదు. 2024 మే 3న సుప్రీం కోర్టు ఈ భూమిపై యూనివర్సిటీకి హక్కులు లేవని తీర్పు ఇచ్చింది. భూమి మొదట ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో, ప్రభుత్వం దానిని పునః స్వాధీనం చేసుకోవడం చట్టబద్ధమేనని కోర్టు తేల్చింది. యూనివర్సిటీ తరఫున గట్టిపోటీ లేకపోవడం, రిజిస్ట్రేషన్ పత్రాల లోపం, ప్రభుత్వ ధ్రువీకరణ లేకపోవడం వల్ల ఈ తీర్పు యూనివర్సిటీకి అనుకూలంగా రాలేదు.

తెలంగాణ ప్రభుత్వానికి భూమిపై హక్కులు ఉండటానికి ప్రధాన కారణం ఇది సార్వజనిక భూమి (గవర్నమెంట్ ల్యాండ్ ) అనే లేబుల్లో నమోదై ఉండడం. భూ పరిపాలనా చట్టాల ప్రకారం, భూమి పూర్తిగా యూనివర్సిటీ పేరుతో రిజిస్టరైనట్లు చట్టపరమైన ఆధారాలు లేకుంటే, రాష్ట్ర ప్రభుత్వం దానిని ఉపయోగించుకునే హక్కును కలిగి ఉంటుంది. తెలంగాణ రెవెన్యూ చట్టం ప్రకారం, ప్రభుత్వ భూమిని అనుసంధానించడానికి రాష్ట్రానికి అధికారాలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను అందుకున్న ఆక్స్ ఫర్డ్ యునివర్సిటీకి 2000 ఎకరాలు హార్వర్డ్ యునివర్సిటీకి 5076 ఎకరాలు ,కేంబ్రిడ్జ్ యునివర్సిటి కి 1500 ఎకరాల భూమి ఉంది. నిజానికి హెచ్ సి యు కి 1975 లో ఇందిరాగాంధి ప్రభుత్వం 2324 ఎకరాల భూమిని కేటాయించింది. గత యాభై ఏళ్ళల్లో వివిధ ప్రభుత్వాల ముఖ్యమంత్రులు ఇప్పటికే 810 ఎకరాల భూములను తీసేసుకున్నారు. నిజానికి ఈ భూములు తీసుకోవడం తప్పు కాదు, కాని ఈ భూములను కేవలం విద్యా ప్రగతి కోసం మాత్రమె వినియోగిస్తామని ఖచ్చితమైన లక్ష్యంతో ఉన్నాక ఇప్పుడు దీన్ని ప్రభుత్వం కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం వినియోగించడమే ఈ నిరసనలకు ప్రధాన కారణం. 2025 మార్చి 13న, యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మరియు పర్యావరణ కార్యకర్తలు కలిసి ఈ భూమి వేలంపై నిరసన తెలిపారువిద్యార్థులు ఈ వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని, భూమిని యూనివర్సిటీకి కేటాయించాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రభుత్వం ఈ 400 ఎకరాల భూమిని తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టి ఎస్ ఐ ఐ సి ) ద్వారా ఐటీ మరియు ఇతర అభివృద్ధి ప్రాజెక్టుల కోసం వేలం వేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం మరియు హైదరాబాదును ప్రపంచ స్థాయి ఐటీ హబ్గా అభివృద్ధి చేయడం ప్రభుత్వ లక్ష్యం. కాలుష్య స్థాయిలో రోజురోజుకి ముందుకు పోతూ ఉన్న తెలంగాణకి స్వచ్ఛమైన గాలిని ఇచ్చే ఒక ప్రముఖ లంగ్ స్పేస్ అయిన హెచ్ సి యు కూడా ఇప్పుడు ప్రైవేట్ పరం కావడమే అందరిని ఆందోళనకు గురి చేస్తున్న విషయం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చింది కనుక దీనిని తిరిగి ఇంత కాలం తర్వాత అదే ప్రభుత్వం తీసుకుంటుందని యునివర్సిటీ కూడా ఊహించలేదు. అందుకే న్యాయపరంగా రిజిస్ట్రేషన్ వంటి విషయాల్లో అంత పట్టు పట్టలేదు. ఇదే ఇప్పుడు శాపంగా మారింది. తెలంగాణ పౌరుల సమస్యగా కూడా మారిన ఈ హెచ్ సి యు లో ప్రభుత్వ నిర్ణయం మాత్రం ఖండించాల్సిందే.


# రైతు వ్యతిరేకత వదలని కేంద్రం

- ఇప్పటికీ కార్పొరేట్లకు దాసోహం విధానం
- సార్వత్రిక పన్ను విధించడం ద్వారా రైతులు అధిక ఆదాయం ఎలా?
- మార్కెట్ సదుపాయాలను విస్తరించేందుకు, డిజిటలైజేషన్ అందమైన అబద్ధం
- సహకార రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకునే దుష్టపన్నాగం
- మార్కెట్ యార్డులను రద్దు చేసే ప్రయత్నాలకు కొత్త ప్రతిపాదనలు


-కాగితాల రాజశేఖర్
9948317270


రైతు వ్యతిరేకత, కార్పొరేట్లకు దాసోహం అనే విధానాలను కేంద్ర ప్రభుత్వం వదులుకోలేదు. గతంలో ప్రధాని మోడీ తెచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా 383 రోజులు సాగిన ఆందోళనకు తలొగ్గి వాటిని ఉపసంహరించుకున్నారు. కేంద్రప్రభుత్వం 2024లో (1) నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ (2) నేషనల్ కో ఆపరేటివ్ పాలసీ (3) డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్ల పేర్లతో మూడు పథకాలను తెచ్చింది. నాటి రైతు వ్యతిరేక నల్లచట్టాలకు ప్రతిరూపమే ఈ పథకాలు. గతంలో ఉపసంహరించుకున్న మూడు నల్ల వ్యవసాయ చట్టాల స్థానంలో మరింత ప్రమాదకర చట్టాలు తెచ్చే ప్రయత్నాలలో భాగమే ఈ పథకాలు. భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు, మార్కెట్ సదుపాయాలను విస్తరించేందుకు, డిజిటలైజేషన్ ద్వారా వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చాలనే అందమైన మాటలు కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో ఇవి రైతుల బతుకు చిన్నాభిన్నం చేస్తాయనే విమర్శలను పరిశీలించాలి. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ 2024 జూన్ 25న జాతీయ వ్యవసాయ మార్కెట్ పాలసీ ముసాయిదాను రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఛైర్మన్గా కేంద్ర వ్యవసాయశాఖ అదనపు కార్య దర్శి ఫైజ్ అహ్మద్ కిద్వాయ్ నియమితులయ్యారు. 2024 నవం బరు 25న ముసాయిదా మార్కెటింగ్ ఫ్రేమ్ వర్క్ ను ప్రతిపాదిస్తూ వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రకటించింది. వ్యవసాయ ఉత్పత్తులపై సార్వత్రిక పన్ను విధించడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని కమిటీ చెబుతున్నది. ప్రభుత్వ మార్కెట్ యార్డుల స్థానంలో వ్యవసాయ మార్కెటింగ్ కొత్త ఫ్రేమ్ వర్కును కమిటీ సూచించింది. రైతాంగ ఉత్పత్తులను పెద్ద మొత్తంలో నిల్వ చేయడం, కార్పోరేట్ సంస్థల ద్వారా నేరుగా కొనుగోలు చేయడంపై చట్టాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నేరుగా పన్నులు వసూలు చేసేందుకు జి.యస్.టి. తరహాలో రాష్ట్రాల వ్యవసాయమంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఉన్న మార్కెట్ యార్డులను రద్దు చేసే ప్రయత్నాలకు కొత్త ప్రతిపాదనల ద్వారా చేయపూను కున్నది. ప్రైవేట్ సంస్థలకు మరింత అవకాశాలు కల్పించడంతో, చిన్న రైతులు పోటీ చేయలేక తమ ఉత్పత్తులను తక్కువ ధరలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడబోతుంది. అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ మార్కెట్ యార్డుల వ్యవస్థను బలహీనపరచడం రైతులకు నష్టకరం. పెద్ద కంపెనీల గుత్తాధిపత్యానికి అవకాశం ఏర్పడి రైతుల చెల్లింపులపై అధిక నియంత్రణ సాధించే అవకాశం ఉంది.

నేషనల్ కో %-% ఆపరేటివ్ పాలసీలో భాగంగా రాష్ట్రాల జాబితాలో ఉన్న సహకార రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకునే దుష్టపన్నాగానికి పూనుకుంటున్నది. సహకార మంత్రిత్వశాఖ ఏర్పరిచింది. జాతీయ సహకార పాలసీని ప్రకటించి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బహుళ ప్రయోజన ప్రాథమిక సహకార సంఘాలుగా మారుస్తున్నట్లు ప్రకటించింది. స్వతంత్ర సహకార సంఘాలుగా పనిచేస్తున్న పాల సహకార సంఘాలు, మత్స్యకార సహకార సంఘాలను వాటితో అనుసంధానం చేస్తున్నది. ఈ సంఘాలలో రైతులు, పాల ఉత్పత్తిదారులు, చేపలు పెంచేవారు సభ్యులుగా ఉంటారు. సంఘంలో ఎంత షేర్ధనం ఉన్నా ఒకొక్కరికి ఒకొక్క ఓటు ఉంటుంది. నూతన చట్టం ప్రకారం పై మూడు రంగాలలో వ్యాపారం చేసేవారు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నడిపేవారు, పెట్టుబడులు పెట్టేవారు " ఏ' తరగతి సభ్యులుగా చేరవచ్చు. వీరు 20శాతం వరకు షేర్ ధనం కట్టవచ్చు. ఒకొక్కరికి 20 శాతం ఓటింగ్ హక్కు కూడా ఉంటుంది. అంటే సదరు సొసైటీలన్నీ కార్పోరేట్లు, పెట్టుబడిదారుల వశం అవుతాయి. ఇది అత్యంత అప్రజాస్వామిక దుర్మార్గపూరిత విధానం. కేంద్ర ప్రభుత్వం సహకార సంఘాల నియంత్రణను పెంచడం వల్ల స్థానికంగా ఏర్పడే సహకార సంఘాల స్వయంప్రతిపత్తి పోతుంది. సహకార బ్యాంకులు, సంఘాలు నిధుల కొరతతో సతమతమవుతున్న నేపథ్యంలో, కొత్త విధానం ఆర్థిక స్థిరతను ఏ రకం గా అందించగలదో అర్థం కావడంలేదని నిపుణులు అంటున్నారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ ద్వారా సాంప్రదాయ వ్యవసాయాన్ని సాంకేతిక వ్యవసాయంగా మార్చడమే లక్ష్యంగా ప్రకటించింది. మన ఉత్పత్తుల్కెన పాలు, జూట్, పప్పుధాన్యాలు ప్రపంచంలో ప్రథమ స్థాయి లోను, గోదుమ, వరి, వేరుశనగ, కూరగాయలు, పండ్లు,పత్తి, చెరకు ఉత్పత్తిలో ద్వితీయ స్థానంలో ఉన్నా అత్యధికశాతంగా ఉన్న చిన్న కమతాల వ్యవసాయం వల్ల రైతులకు సరైన ఆదాయం రావడంలేదని ముసాయిదా పేర్కొన్నది.



రైతులందరినీ గ్రూపులుగా ఏర్పరచి కార్పోరేట్ వ్యవసాయంలోకి తేవాలని తద్వారా కార్పోరేట్ కంపెనీల అజ మాయిషిలోకి పేద,మధ్యతరగతి రైతాంగాన్ని బంధీలుగా చేసే ప్రయ త్నాలు ప్రారంభించింది. డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్ వలన రైతుల వ్యక్తిగత డేటా ప్రైవేట్ కంపెనీల చేతికి వెళ్లే ప్రమాదం ఉంది. సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు కొత్త వ్యవస్థలో వెనుకబడి పోవటం తో పాటు, గ్రామాల్లో సరైన ఇంటర్నెట్ లేకపోవటం, రైతులకు వీటిని వాడే నైపుణ్యం లేకపోవడం రైతులకు తీవ్ర హాని చేసే అవకాశం ఉంది.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా కార్పోరేట్ సంస్థలకు మాత్రం 16 లక్షల కోట్లకుపైగా బకాయిలు రద్దు చేసింది. మరో ప్రక్క రద్దు చేసిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చే పథకాలు రైతుల పాలిత శాపంగా మారనున్నాయి. ఇవి చట్ట రూపం దాల్చకముందే రైతాంగం పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధం కావాలని అన్ని రైతు సంఘాలు కలిసి వున్నా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. దేశ వ్యాప్తంగా వివిధ రైతుసంఘాలు ఆందోళనలో భాగస్వాములౌతున్నాయి. అఖిల భారత కిసాన్సభ జాతీయ మహాసభలు ఏప్రియల్ 15,16,17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులను ఈ ప్రమాదకర చట్టాల పట్ల చైతన్యపరిచేందుకు విజయవాడలో ఏప్రిల్ 3న, 4 న కర్నూల్లోనూ, 8 న అనంతపురం లోనూ సదస్సులు జరపనుంది. ఈ విధానాలు కేంద్రం రైతుల కోసం తెచ్చినవే అయినా, అమలులో అవి కార్పొరేట్ కంపెనీలకు, రాజకీయాలకు మేలు చేసేలా వున్నాయి. సరైన భద్రత, న్యాయమైన ధరలు, స్వేచ్ఛ లేకుండా రైతులు వ్యవసాయ రంగంలో మరింత ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చు. ఈ చట్టాలు రైతులకు నిజమైన మేలుకలిగించేలా మారాలంటే, ప్రభుత్వం నేరుగా రైతులను పరిరక్షించే, వాటిపై సమర్థమైన నియంత్రణ కలిగించే చర్యలు తీసుకోవాలి. లేకపోతే, రైతులు వ్యవసాయ మార్కెట్లో అస్థిరతను ఎదుర్కొంటూ, తమ భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉంది.

## అయ్యో! బర్మా

పెను భూకంపం ధాటికి మయన్మార్ (బర్మా) కకావికలమైంది. పదహారు వందల పైగా మానవ ప్రాణాలు పోయినట్లు ,మూడు వేల మంది క్షతగాత్రులైనట్టు లెక్క ఇప్పటికి తేలినా,గంట గంటకు ఈ సంఖ్య పెరుగుతూ వస్తోంది.అమెరికా అంచనాల ప్రకారం విగత జీవుల సంఖ్య కొన్ని వేలల్లో ఉండొచ్చు. అక్కడి రెండు పెద్ద నగరాలు కూలిన భవనాలు,నిర్మాణాలతో మట్టి దిబ్బలుగా మారినట్లు ఛాయాచిత్రాలు చెప్తున్నాయి.ఆ శిథిల నగరాల్లో చిక్కుకున్న ప్రాణాలు ఎన్ని ఉన్నాయో, ఎంతవరకు నిలబడతాయో ఎవరూ చెప్పలేరు.వెంటనే అక్కడ సహాయక చర్యలు అందించడానికి భారత్ ముందుకురావడం,139 టన్నుల సహాయక సామగ్రి,పలు సహాయక బృందాలు,విపత్తు నిర్వహణా టీములు వెంటనే పనిలోకి దిగడం అభినందనీయం .చైనా,రష్యా,బ్రిటన్ కూడా సాయానికి దిగడం సంతోషం.అయితే ఇలాంటి విషాద సమయంలో కూడా అక్కడి సైనిక పాలకులు విపక్షీయులపై ఆయుధ దాడులు ఆపకపోవడం బాధాకరం.స్వంత దేశం కష్టాల్లో ఉన్నప్పుడు తమ శక్తి మేరా సహాయక చర్యలు చేపట్టకుండా,అప్పుడు కూడా సైనిక దాడులు చెయ్యడం వారికే చెల్లు.మన దేశంతో సహా ప్రపంచ దేశాలు ఆ సైనిక పాలకులకు బుద్ధి చెప్పి, ప్రజల పట్ల బాధ్యత నేర్పాలి.ఇంకో ముఖ్య విషయం.ఆ దేశం భూకంపాలకు నెలవు. అలాంటప్పుడు నిర్మాణాలు,భవనాలు అన్నవి, భూకంపాలు సంభవించినపుడు తట్టుకునేలా,తక్కువ నష్టం కలిగించేలా నిర్మించబడి ఉండాలి.జపాన్ తరహాలో నిబంధనల మేరకు నిర్మాణాలు జరిగితే వైపరీత్యాల వేళ తక్కువ ప్రాణ నష్టం,ఆస్తి నష్టం ఉంటుంది.ఇలా వేలాది ప్రాణాలు, విపరీ తమైన ఆస్తి నష్టం జరగదు.ఆ దేశం తో సహా,మిగతా దేశాలకు ఈ భూకంపం కనువిప్పు కలిగించాలి. ప్రకృతి వైపరీత్యం జరగకుండా ఎవరూ ఆపలేరు.దాని నుండి తక్కువ నష్టం కలిగేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోగలవు. అలాంటి చర్యలు సుస్థిరమైన,ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం కాగలదు. మన దేశంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగడం వల్ల వర్షాలకు నగరాలు మునగడం,వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లడం, పచ్చని కొండలన్నీ చెట్లు తగ్గి, సిమెంటు కొండల్లా తయారవ్వడం ఎక్కువైంది.ఏదైనా విపత్తు వస్తే,దాని పరిణామం పదింతలు ఎక్కువగా కనబడుతోంది. అలాంటి స్థితికి దిగజారకుండా దేశం మేలుకోవాలి. ప్రకృతిని శాసించలేం.ఆ కోపానికి గురి కాకుండా,గురైనా తక్కువ బాధ పెట్టేలా సమాయత్తం కావడం మన చేతిలోనే ఉంది. మయన్మార్ కి వచ్చిన కష్టం బాధాకరం.వారి కన్నీరు తుడుస్తూనే,మన కళ్లు తెరుద్దాం.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


## బ్యాంకులు సేవాసంస్థలా? వ్యాపారసంస్థలా?

బ్యాంకులన్ని ప్రవేటువారి చేతుల్లోఉన్నాయని , బ్యాంకులను జాతీయంచేస్తే ప్రజలకోసం పనిచేస్తాయని, ఆదాయంకూడా ప్రభుత్వానికి వస్తుందని 1976 లో అప్పటిప్రధాని ఇందిరాగాంధీ బ్యాంకులను జాతీయం చెసింది . ఇది ఆరోజు ప్రజలందరూ ఆహ్వానించారు. సేవింగ్స్ బ్యాంకులో కొంత అమౌంట్ వేస్తే ఆరోజుల్లో , సంవత్సరానికి ఐదో పదో వడ్డీకింద జమ అయ్యేది . ఈరోజు ఆపరిస్థితి లెదు. కటింగ్ కటింగ్ అంటు వున్నమొత్తాన్ని జమ చేసుకుంటున్నారు. ఈరోజు బ్యాంకుకి వెళ్ళి ఒక వందరూపాయలు వేరేవారికి వేయాలంటే , అక్కడెక్కడో పేటిఎం ఉంది అక్కడికివెళ్ళి దానిలోవేసుకోండి అని సమాధానం. వాళ్ళు అక్కడకూర్చుంది ప్రజలకు సర్వీస్ చేయటానికా , పనిచేయకుండా తప్పుంచుకోటానికా తెలియదు. ఈరోజునుండి మినిమం బ్యాలెన్స్ 5000/ ఉండాలట . లేకపోతే జరిమానావేస్తారట ! బుద్ధి ఉన్నదా ఈ అలోచన ప్రవేశపెట్టినవారికి అన్న అనుమానంవస్తుంది. మినిమం ఎంతఉంచుకోవాలి అన్నది ఖాతాదారుని ఇష్టం. అన్నిరకాలుగా కేంద్ర ఫ్రభుత్వం ప్రజలని ఇబ్బందులకు గురిచేస్తుంది. ఎల్లైసి ని , టెలిఫోన్ డిపార్ట్మెంట్ ను ,పోస్టల్ ను , రోడ్లను , రైల్వేను , అన్నింటిని ప్రవేటు వ్యక్తులకు అప్పజెప్పాలని కెంద్రప్రభుత్వం చూస్తుంది. బ్యాంకులనుకూడా ప్రవేటు పారంచేసేభాగంగా ఈరొజు బ్యాంకులను ఈదుస్థితికి తీసుకొచ్చింది కేంద్రము . బ్యాంకులో పనిచేసేతత్వం తగ్గిపోయింది. జీతాలుమాత్రం అందరికంటే ఎక్కువ.

ప్రజలడబ్బు ను బ్యాంకులవాళ్ళు సేవింగ్స్ రూపంలో తీసుకుని అతితక్కువ వడ్డీ ఖాతాదారులకు ఇస్తూ , మార్వాడీలలాగా ప్రజలడబ్బును వడ్డీకిమార్చుకుంటూ , పారిశ్రామికులకు అంటు పెట్టుబడిదారులకు ఇస్తూ , వేలకోట్లరూపాయలు పారుబాకీల క్రింద కొట్టేస్తున్నపరిస్థితి చూస్తున్నాము. బ్యాంకుసిబ్బంది ఖాతాదారుల డబ్బును వడ్డీకిమార్చుకుంటూ , తాముబతుకుతున్నది వీళ్ళపెట్టుబడితో అన్నకనీస జ్ఞానంకూడా లేకుండా బ్యాంకుసిబ్బంది వ్యవహరిస్తున్నారు. వీళ్లు వారి తీరుమార్చుకోవాలి.

మినిమమ్ బ్యాలెన్స్ 5000/ ఉండాలి , లేకపోతే జరిమాన అన్నది తొలగించాలి. ఖాతాదారులు బ్యాంకుకు వచ్చినపుడు నిర్లక్ష్య సమాధానాలు మానుకోవాలి. ఎందుకంటె వాళ్ళు బ్యాంకులమీద ఎంతోనమ్మకంతో మీదగ్గర దాచిపెడుతున్నారు. బ్యాంకు ఉద్యోగులు ప్రజాసేవకులన్నది గుర్తుపెట్టుకోవాలి.

**- నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819**

# అత్యధిక నెలవారీ అమ్మకాలతో స్కోడా ఆటో రజతోత్సవం

ముంబై 025 : స్కోడా ఆటో ఇండియా యొక్క సిల్వర్ జూబ్లీ సంవత్సరం, ఇది భారతదేశంలో తన నూతన యుగాన్ని కూడా సూచిస్తుంది - భారతదేశంలో దాని 25 సంవత్సరాల చరిత్రలో నెలవారీ విక్రయాలను రికార్డ్ చేసింది. మార్చి 2025లో స్కోడా ఆటో ఇండియా 7,422 యూనిట్లను విక్రయించింది, ఇది భారతదేశంలో బ్రాండ్ ద్వారా అత్యధిక నెలవారీ అమ్మకాలు. సరికొత్త కైలాక్ క్రేస్సోవర్ మరియు రణ్వీర్ సింగ్ కంపెనీ యొక్క మొట్టమొదటి బ్రాండ్ సూపర్స్టార్గా అవతరించిన వెంటనే ఈ విజయం సాధించబడింది, డ్రైవింగ్ అవగాహన మరియు పరిశీలన. స్కోడా ఆటో ఇండియా విక్రయాల బ్రాండ్ డైరెక్టర్, వ్యాఖ్యానిస్తూ, "ఆల్-న్యూ కైలాక్ లాంచ్‌తో, మేము మా భారతదేశ ప్రయాణంలో 'న్యూ ఎరా'కి కట్టుబడి ఉన్నాము. మార్చి 2025లో మేము విక్రయించిన 7,422 కార్లు ఈ ప్రయాణం రూపుదిద్దుకుంటోంది మరియు యూరోపియన్ సాంకేతికతను అభివృద్ధి చేయడంలో పూర్తిస్థాయిలో రూపొందించిన కృషికి నిదర్శనం. భారతీయ రోడ్లపై కైలాక్ అసాధారణమైన ధర-విలువ ప్రతిపాదనతో వస్తుంది, ఎక్కువ మంది కస్టమర్లను ఎనేబుల్ చేయడానికి మరియు కైలాక్ విజయాన్ని జరుపుకోవడానికి మేము ఒక సెగ్మెంట్ నుండి సౌకర్యం, స్థలం మరియు భద్రతను పెంచుతామన్నారు.




## మానోమీటర్ ఇండియాతో నిట్కో ఒప్పందం

ముంబై : భారతదేశంలోని ప్రముఖ ప్రీమియం టైల్స్ మరియు మార్బుల్ బ్రాండ్ నిట్కో లిమిటెడ్ సగర్వంగా కీలక వ్యూహాత్మక ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ మైలురాయి ఒప్పందంలో థానేలోని ఎంఐడిసిలోని ట్రాన్స్ థానే క్రీక్ ఇండస్ట్రియల్ ఏరియాలో 4,144 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్ నెం. ఎఫ్ -6/3లో లీజు హక్కుల కేటాయింపు ఉంటుంది. ఒప్పందంలో భాగంగా, నిట్కో 7,459.2 చదరపు మీటర్ల (80,293 చదరపు అడుగులు) నిర్మిత కార్పెట్ ఏరియా లేదా 25% ఎఫ్ఎస్ఐ ఏరియా, ఏది ఎక్కువైతే అది మానోమీటర్లో పేర్కొన్న ఫ్లాట్ల రాబోయే అభివృద్ధిలో పొందింది.
ఈ ఆస్తి రాబోయే మూడు నుండి నాలుగు సంవత్సరాలలో సుమారు 100 కోట్ల లాభం పొందగలదని అంచనా వేయబడింది. "ఈ వ్యూహాత్మక దశ స్థిరమైన వృద్ధిని నడపడానికి మరియు ప్రీమియం ప్రాజెక్టులో నిట్కో యొక్క పాదముద్రను విస్తరించాలనే మా దృష్టికి అనుగుణంగా ఉంటుంది" అని నిట్కో లిమిటెడ్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ తల్వార్ అన్నారు. "పరిశ్రమలో మా నాయకత్వాన్ని పునరుద్ఘాటిస్తూ, మేము తాకిన ప్రతి స్థలానికి కొత్త ఆవిష్కరణలు మరియు విలువను జోడించడం కొనసాగిస్తాము." అని అన్నారు.

# హెచ్ఎస్‌బిసి ఇండియాతో కలిసిన నాస్కామ్ ఫౌండేషన్



హైదరాబాద్ : డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో గ్రామీణ మహిళా వ్యవస్థాపకులను శక్తివంతం చేయడానికి బలమైన పునాది వేస్తున్న నాస్కామ్ ఫౌండేషన్ ఇప్పుడు భారతదేశంలో హెచ్ఎస్‌బిసితో కలిసి పనిచేస్తూ ఢిల్లీ, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో 4000 మంది మహిళా వ్యవస్థాపకులకు శిక్షణ ఇవ్వనుంది. "డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో మహిళా వ్యవస్థాపకులకు అదనపు నైపుణ్యాలను అందించటంతో పాటుగా వారి భాగస్వామ్యాన్ని పెంచడం" అనే కార్యక్రమంలో పాల్గొన్న వారు అధిక స్థాయి డిజిటల్, ఆర్థికఅక్షరాస్యత, వ్యవస్థాపకత అభివృద్ధి, వ్యాపారం, ఇ-గవర్నెన్స్ అప్లికేషన్ పై దృష్టి సారించిన సమగ్రమైన జోక్యాలను అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో హ్యాండ్ హోల్డింగ్ మద్దతు , ఆన్-బోర్డింగ్ ద్వారా పొందుతారు. డిజిటల్, ఆర్థిక అక్షరాస్యత పరిమితంగా ఉండటం వల్ల గ్రామీణ మహిళావ్యవస్థాపకులకు డిజిటల్ సాధనాలను ఉపయోగించుకునే సామర్థ్యం ఉండకపోవటంతో, తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించుకోవటంలో ఆటంకం ఏర్పడుతుంది. నాస్కామ్ ఫౌండేషన్ సీఈఓ జ్యోతిశర్మ మాట్లాడుతూ,"ఆర్థిక భాగస్వామ్యంలో లింగ అసమానత లోతుగా పాతుకుపోవడమే కాదు చాలావెక్కువగానూ ఉంది. సమానత్వాన్ని సాధించడంలో ఇది ప్రధాన సవాలుగా ఉంది. ఆ అంతరాన్ని తగ్గించడానికి మా నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది.సమ్మిళితను పెంపొందించడానికి, సమాన అవకాశాలను సృష్టించడానికి సాంకేతికత ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకంగా నిరూపించబడింది. మహిళల జీవనోపాధి, ఆర్థిక భద్రత స్థిరత్వాన్ని పెంచడానికి డిజిటల్ వేదికను ముందుకు తీసుకెళ్లడానికి మేము అంకితభావంతో ఉన్నాము.హెచ్ఎస్‌బిసి ఇండియాతో మా భాగస్వామ్యం ద్వారా, అందరికీ మరింత సమానమైన, సమగ్ర భవిష్యత్తును నిర్మించాలనే మా భాగస్వామ్య దృష్టికి అనుగుణంగా భారతదేశంఅంతటా మహిళలకు సాధికారత కల్పించే వినూత్నమైన, సాంకేతికత - ఆధారిత పరిష్కారాలను తీసుకురావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము"అని అన్నారు.

# ఆర్బీఐకి కొత్త డిప్యూటీ గవర్నర్



ఎన్ సీఏఈఆర్ డైరెక్టర్ జనరల్ అయిన పూనమ్ గుప్తా ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్‌గా కేంద్రం నియమించింది. మూడేళ్ల పాటు ఆమె డిప్యూటీ గవర్నర్ పదవిలో కొనసాగనున్నారు. తాజా నియామకాన్ని నియామకాల కేబినెట్ కమిటీ ఆమోదించిందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. డిప్యూటీ గవర్నర్‌గా ఎండీ పాత్రా జనవరిలో పదవీ విరమణ చేసినప్పటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. ఎంపీసీ భేటీకి ముందు ఈ నియామకం జరిగింది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నుంచి డిపాజిటరీ సంస్థ ఎన్ఎస్‌డీఎల్ (NSDL)కు ఉపశమనం కలిగింది. ఈ నెల చివరిలోగా రూ.3వేల కోట్లు సమీకరించేందుకు ఐపీఓకు రావాల్సి ఉండగా.. ఆ గడువును ఈ ఏడాది జులై వరకు పొడిగిస్తూ సెబీ నిర్ణయం తీసుకుంది. సెబీ ఆమోదం పొంది ఏడాది కావొస్తున్న నేపథ్యంలో పబ్లిక్ ఇష్యూ కోసం గడువు పెంచాలని ఎన్ఎస్‌డీఎల్ కోరడంతో నియంత్రణ సంస్థ గడువు పెంచుతున్నట్లు ప్రకటించింది. పార్క్ మెడి వరల్డ్ లిమిటెడ్, జైన్ రిసోర్స్ రీసైక్లింగ్ లిమిటెడ్, ప్రోజెల్ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థలు ఐపీఓకు సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా తాజాగా సెబీకి ముసాయిదా పత్రాలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించాయి.

## పిఎన్‌బి హౌసింగ్ 5,000 కోట్ల రుణం

పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 31 మార్చి 2025 నాటికి ।5,000 కోట్ల రుణ మైలురాయిని ప్రకటించినందుకు ఆనందంగా ఉంది.
సరసమైన మరియు అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల విభాగం పనితీరుతో, రిటైల్ సెగ్మెంట్ లోన్‌బుక్ 31 మార్చి 2025 నాటికి సంవత్సరానికి ది18% పెరిగింది. కంపెనీ మొత్తం రుణ పుస్తకం 31 మార్చి 2025 నాటికి ।75,000 కోట్లు దాటింది. పనితీరుపై గిరీష్ కౌస్గి మాట్లాడుతూ: జీవితాలను మెరుగుపరుచుకోవాలనే ఉమ్మడి లక్ష్యం కోసం జట్టు అంకితభావంతో చేసిన ప్రయత్నాలతో, 5,000 కోట్ల స్థోమత రుణ పుస్తకంలో మా మొదటి మైలురాయిని సాధించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. కస్టమర్ లకు అందుబాటులో ఉండే హౌసింగ్ ఫైనాన్స్ సొల్యూషన్లను అందించడం ద్వారా ఆర్థిక చేరికను ప్రారంభించడంలో మా నిబద్ధతను ఈ సాఫల్యం ప్రతిబింబిస్తుందన్నారు.

# భా పెన్షన్ పంపిణీకి అనుమతి పొందిన ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్




ముంబై: భారత ప్రభుత్వ సెంట్రల్ పెన్షన్ అకౌంటింగ్ ఆఫీస్ (సిపిఏఓ) తమ తరపున పెన్షన్లు పంపిణీ చేయడానికి అనుమతి ఇచ్చిందని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. ఇది కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు అంటే - ఆల్ ఇండియా సర్వీస్ అధికారులు, మాజీ పార్లమెంటు సభ్యులు, హైకోర్టులు మరియు సుప్రీం కోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, భారత మాజీ అధ్యక్షులు మరియుఉపాధ్యక్షులు, పౌర మంత్రిత్వ శాఖలు మరియు విభాగాల అధికారులు (రైల్వేలు, పోస్ట్‌లు, టెలికాం మరియు రక్షణ కాకుండా) పెన్షన్‌లను పంపిణీ చేయడానికి బ్యాంకును అనుమతిస్తుంది. పెన్షనర్లు ఇప్పుడు వారి ఐడిఎఫ్‌సిఫస్ట్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలో నేరుగా వారి పెన్షన్‌ను పొందవచ్చు. సాంకేతికపరంగా, సిపిఏఓ, జిఓఐ మరియు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ మధ్య ఏకీకరణ పూర్తయింది. పెన్షన్ పంపిణీకి సిద్ధంగా ఉంది. పెన్షనర్లు తమ జీవిత భాగస్వామితో కలిసి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాను తెరిచి పెన్షన్ పొందవచ్చు. ప్రాథమిక పెన్షనర్ మరణించిన సందర్భంలో, జీవిత భాగస్వామి అదే ఖాతాలో కుటుంబ పెన్షన్ను పొందడం కొనసాగించవచ్చు. ఈ అభివృద్ధి గురించి ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో కంట్రీ హెడ్ - రిటైల్ లయబిలిటీస్ చిన్మయ్ ధోబుల్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వంలోని గౌరవనీయమైన సెంట్రల్ పెన్షన్అకౌంటింగ్ ఆఫీస్ (సిపిఏఓ) కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెన్షన్లు పంపిణీ చేయడానికి మా బ్యాంకుకు అధికారం ఇవ్వడం సంతోషంగా ఉంది. సార్వత్రిక బ్యాంకుగా, మా కస్టమర్లకు పూర్తి శ్రేణి సేవలను అందించాలనేది మా నిరంతర ప్రయత్నం. కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ సౌకర్యాలను ఉపయోగించి తమ పొదుపు ఖాతాలో పెన్షన్ పొందాలని మరియు పరిశ్రమ-మొదటి ప్రయోజనాలను ఆస్వాదించాలని మేము కోరుతున్నాము" అని అన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకర్లకు సివిక్ సెంటర్ అకాడమీ వెంకట్ సత్కారం



హైదరాబాద్ : 2021 మేలో తన ప్రస్థానం మొదలు పెట్టిన సివిక్ సెంటర్ IAS, చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ చోళా దార్శనీకతతో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో గ్రూప్స్ విద్యార్థులను విజయతీరాలకు చేర్చడం లో అగ్రగామి గా నిలిచింది. 2023 ఆంధ్ర ప్రదేశ్ గ్రూప్ 1 ఫలితాలలో 110 పోస్టులలో 43 మందిని టాపర్లుగా నిలిపిన తర్వాత ఈ 2025 ఉగాది రోజున విడుదల చేసిన తెలంగాణ గ్రూప్ 1(2024) జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌లో మొదటి 10 ర్యాంకులలో మూడు ర్యాంకులతో, మొదటి 50 ర్యాంకులలో 14 ర్యాంకులతో, మొదటి 100 ర్యాంకులలో 26 ర్యాంకులతో మరియు మొదటి 200 ర్యాంకులలో 48 ర్యాంకులతో ఫలితాల మొత్తం 149+ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించింది. వీరిలో కొందరు ర్యాంకర్లను ఆర్టీసి క్రాస్ రోడ్డులోని సివిక్ సెంటర్ అకాడమీలో వెంకట్ చోళా సన్మానించారు.
అలాగే ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల యందు కూడా సివిక్ సెంటర్ విద్యార్థులు ప్రతిభ చాటి టాప్ 100 యందు 38 విద్యార్థులు నిలిచారు. అలాగే కొంత మంది విద్యార్థులు గ్రూప్ యందు మరియు కూడా వారి ప్రతిభ చాటారు.

# లాక్మే ఫ్యాషన్ వీక్లో మ్యాక్స్ ఫ్యాషన్

ముంబయి : లాక్మే ఫ్యాషన్ వీక్ ఎంత పాపులర్ అందరికి తెలుసు. ప్రపంచంలోని ఫ్యాషన్ మొత్తం అక్కడే ఉంటుంది. అలాంటి చోట అంటే లాక్మే ఫ్యాషన్ వీక్ x ఎఫ్‌డిసిఐ 25వ ఎడిషన్లో మాక్స్ ఫ్యాషన్ గర్వంగా అరంగేట్రం చేసింది. దీనికి ప్రముఖ నటి కేల్కి కేక్లా నాయకత్వం వహించారు. తద్వారా భారతీయ ఫ్యాషన్లో కీలకమైన మార్పు చోటుచేసుకుందని చెప్పవచ్చు. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రన్‌వే లలో ఒకటైన హై-స్ట్రీట్ స్టైల్‌ని మాక్స్ ఫ్యాషన్ సరికొత్తగా లిఖించింది. ఇంకా చెప్పాలంటే కేవలం ఇది రన్వే మూమెంట్ మాత్రమే కాదు... ఇది ఒక సాంస్కృతి పరివర్తనగా చెప్పవచ్చు. ప్రపంచ ఫ్యాషన్ అందరికీ అందుబాటులో ఉండే, ట్రెండ్-ఆధారిత మరియు సులభంగా ధరించగలిగే స్టైల్ ని మ్యాక్స్ ఫ్యాషన్ స్వీకరిస్తుందని ఈ రన్ వే ద్వారా చాటిచెప్పినట్లు అయ్యింది. ఇక మ్యాక్స్ ఫ్యాషన్ కు చెందిన సిసిలియన్ సమ్మర్ మరియు అమాల్ఫీ ఎస్కేప్ కలెక్షన్ లను ప్రారంభించడంతో, మాక్స్ ఫ్యాషన్ హై-స్ట్రీట్ ఫ్యాషన్ను సరికొత్తగా నిర్వచించినట్లు అయ్యింది. తద్వారా అందరికి నచ్చే, అందరూ మెచ్చే ఫ్యాషన్ ను ఇప్పుడు లక్షలాది మందికి అందుబాటులో ఉండేలా చేసింది.
"లాక్మే ఫ్యాషన్ వీక్లో మాక్స్ ఫ్యాషన్ అరంగేట్రం కేవలం ఒక మైలురాయి మాత్రమే కాదు. ఇది బ్రాండ్గా మనల్ని మనం ధైర్యంగా ధృవీకరించే కార్యక్రమం" అని అన్నారు మాక్స్ వైస్ ప్రెసిడెంట్ మరియు మార్కెటింగ్ హెడ్ పల్లవి పాండే. ఆమె మాట్లాడుతూ.. "ఫ్యాషన్ అందరికీ అందుబాటులో ఉండాలని మేము ఎప్పుడూ నమ్ముతున్నాం. కల్కి కేక్లా మా మ్యూజ్గా, మేము అందరికీ చెందిన సెల్ఫ్ ఎక్స్ ప్రెషన్ స్టైల్ ను జరుపుకుంటున్నాము. ఈ గ్రాండ్ ఎంట్రీ ట్రెండ్-ఆధారిత ఫ్యాషన్ను లక్షలాది మందికి అందుబాటులో ఉంచడం గురించి చాటిచెప్తుంది. వారు స్టోర్లో లేదా ఆన్ లైన్ లో షాపింగ్ చేసినా సరే. ఇది స్టైల్, విశ్వాసం మరియు వ్యక్తిత్వం యొక్క వేడుక." అని అన్నారు ఆమె. మాక్స్ ఫ్యాషన్ గురించి మ్యాక్స్ ఫ్యాషన్ డిప్యూటీ సీఈఓ సుమిత్ చంద్నా మాట్లాడుతూ, "ఈ అరంగేట్రం ఈ పరిణామంలో కీలకమైన పెద్ద అడుగును సూచిస్తుంది. మాక్స్ ఫ్యాషన్ ఎల్లప్పుడూ అందరికీ గొప్ప ఫ్యాషన్ను అందుబాటులో ఉంచడం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది. అది మా 520 కి పైగా స్టోర్ల ద్వారా లేదా పెరుగుతున్న మా ఆన్లైన్ ఉనికి ద్వారా అయినా. లాక్మీ ఫ్యాషన్ వీక్ అనేది ఫ్యాషన్ను కేవలం ఆకాంక్ష గురించి మాత్రమే కాకుండా, ప్రాప్యత మరియు చేరిక గురించి మా దృష్టికి సహజమైన పొడిగింపు. ఇది ఒక ప్రదర్శన కంటే ఎక్కువబీ ఇది భారతదేశంలో ఫ్యాషన్ కోసం ఒక కొత్త శకానికి నాంది." అన్నారు.




## కాలిఫోర్నియా బాదంపప్పులతో మీ ఆరోగ్యం పదిలం



ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను ఏప్రిల్ 7న జరుపుకుంటున్న వేళ, మంచి ఆరోగ్యం అంటే ఎక్కువ కాలం జీవించడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన మరియు మెరుగైన జీవితాన్ని గడపడం గురించి అని మనకు గుర్తు చేస్తుంది. సమతుల్య ఆహారం మొత్తం ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి పోషకాహారం అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి. బాదంపప్పు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను రోజువారీ భోజనంలో చేర్చడం అతి సులభమైనప్పటికీ, ప్రభావవంతమైన మార్గం.
భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బాదంపప్పు అయిన కాలిఫోర్నియా బాదంపప్పులు ప్రోటీన్, డైటరీ ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మెగ్నీషియం, జింక్ మరియు విటమిన్ ఈ వంటి 15 ముఖ్యమైన పోషకాల సహజ వనరు, ఇవి ఆరోగ్యకరమైన జీవనశైలికి తెలివైన జోడింపుగా ఉంటాయి. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని మాక్స్ హెల్త్‌కేర్, రీజినల్ హెడ్ - డైటెటిక్స్ రితికా సమద్దర్ మాట్లాడుతూ, "ఆహారపు అలవాట్లలో మార్పులు, నిశ్చల జీవనశైలి భారతదేశంలో ఊబకాయం, హృదయ సంబంధ వ్యాధులు మరియు మధుమేహం పెరగడానికి దారి తీస్తున్నాయి, దీని వలన మొత్తం ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యంగా మారింది.
పోషకాహారం మంచి ఆరోగ్యానికి పునాది అని మరియు చిన్న, బుద్ధిపూర్వక ఎంపికలు అంటే ఎక్కువగా కూరగాయలు, పండ్లు మరియు బాదం వంటి పోషకాల్ అధికంగా కలిగిన గింజలను చేర్చడం వంటివి అధిక తేడాను కలిగిస్తాయని నేను ఎల్లప్పుడూ నా క్లయింట్లకు సలహా ఇస్తుంటాను. బాదం ముఖ్యంగా గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది, ఎందుకంటే అవి టోటల్, ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను, గుండెకు హాని కలిగించే వాపును తగ్గించడంలో సహాయపడతాయి, ఇవి సమతుల్య ఆహారంలో తెలివైన జోడింపుగా ఉంటాయి" అని అన్నారు.

# లగ్జరీ లుక్‌తో ముక్తా ఏ2 సినిమా గ్రాండ్ రీఓపెనింగ్




పెద్ద తెర మాయాజాలం వైజాగ్ లో మళ్లీ జీవించిపోతోందిఇప్పుడు మరింత గొప్పగా, ప్రకాశంగా, అత్యుత్తమంగా. ముక్తా %ూ%2 సినిమాస్ తమ ఐకానిక్ వేదికను పూర్తి స్థాయిలో నవీకరించి, ఈ వారాంతంలో అట్టహాసంగా తిరిగి తెరలపైకి తీసుకొచ్చింది. ఈ ఈద్కి విడుదలైన అత్యంత ఎదురుచూస్తున్న బ్లాక్బస్టర్ సికందర్ (సల్మాన్ ఖాన్ మరియు రష్మిక మందన్నా నటించిన చిత్రం) తో రీఓపెనింగ్ జరిగింది.
నగర హృదయంలో ఉన్న ఈ మల్టీప్లెక్స్4వ అంతస్తు, వైజాగ్ సెంట్రో మాల్, సూపర్ బజార్ ప్రధాన రోడ్ ఎదురుగా, జగదాంబ జంక్షన్, టౌన్ కొత్త రోడ్ లో మూడు స్క్రీన్లతో అలరారుతోంది. ఇది కొత్త లుక్తో, ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది.
ఫుడ్ లవర్స్ కోసం కూడా పలు రుచికరమైన, తాజా ఐటెమ్స్ మెన్యూలో చేర్చబడ్డాయిశాండ్విచ్లు, పిజ్జాలు, రాప్స్, రోల్స్, నాచోస్, బకెట్ పాప్కార్న్, సమోసాలు, బర్గర్లు మరియు మధురమైన డెజర్ట్స్. పానీయాల ఎంపికలో కూడా విస్తృత శ్రేణి ఉంది క్లాసిక్ కటింగ్ చాయ్, ఫిల్టర్ కాఫీ, హాట్ చాకొలేట్ నుంచి ఐస్డ్ టీస్, కోల్డ్ కాఫీలు, ఫ్రూటీ కూలర్స్, మాంద్యం తీయని కూలా డ్రింక్స్ వరకు. మసాలా స్పైసీగా కావాలా? తీయగా కావాలా? ప్రతి మూడ్కి తగిన రుచి సిద్ధంగా ఉంది.
ముక్తా ఆర్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ పూరి మాట్లాడుతూ, "ఈ థియేటర్ వైజాగ్ ప్రజలకు ఎప్పటినుంచో ప్రత్యేకమైనది. అందుకే మేమది కేవలం పునరుద్ధరించలేదుమనసుపెట్టి మళ్లీ ప్రాణం పోశాం. ఇప్పుడు ఇది సినిమాలు అసలుగా అనుభవించాల్సిన విధంగా చూడటానికి సరైన స్థలయిఅద్భుతమైన సౌండ్, ఆహ్లాదకరమైన విజువల్స్, మరియు నిజమైన సౌకర్యంతో."
ఈ రీఓపెనింగ్ సమయం అంతకంటే బెటర్గా రావడం లేదు. తెలుగు సినిమా ఇప్పుడు సూపర్ హైలో ఉంది. నితిన్ నటించిన "రోబిన్హుడ్" మంచి టాక్తో కొనసాగుతూ, దాని సీక్వెల్ "బ్రదర్హుడ్ ఆఫ్ రోబిన్హుడ్" కు బలమైన మౌలికాలు వేస్తోంది. అలాగే యూత్ఫుల్ ఎనర్జీతో నిండిన "మేడ్స్క్వేర్" కాలేజీ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, త్వరలో విడుదల కానున్న మేడ్ 3 కి దారితీస్తోంది. ఈ సినిమాలు అన్ని కలిసి ఒక సిమ్మెట్రికల్ సినిమా యూనివర్సా మారుతున్నాయి. ఇలాంటి కథనాలను నిజమైన సినిమా అనుభూతితో చూడాలంటే, ముక్తా A2 వైజాగ్కు మించిన వేదిక లేదు.
ముక్తా ఏ2 సినిమాస్ సిఈఓ సత్విక్ లేలే అన్నారు, "మన ప్రేక్షకులు అత్యుత్తమ అనుభవాన్ని అర్హించుకుంటారుఎందుకంటే వాళ్లే అసలైన సినిమా తారలు. పండుగ సందర్భం అయినా, ఫస్ట్ డే ఫస్ట్ షో అయినా, వీకెండ్ ఎస్కేప్ అయినా వాళ్లు ఆనందంగా, గుర్తించబడినట్టుగా, ఆత్మీయంగా అనిపించుకోవడానికి ఈ థియేటర్ ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది."
అన్నారు.

## ఐసిఐసిఐ ప్రూ గిఫ్ట్ సెలెక్ట్‌తో సంపద కాపాడుకోండి

నేటి అనిశ్చిత ఆర్థిక వాతావరణంలో, పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని నిర్వహించడానికి, మార్కెట్ హెచ్చుతగ్గులను నావిగేట్ చేయడానికి మరియు ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి వ్యక్తులకు సహాయపడే అదనపు ఆదాయ ప్రవాహాన్ని నిర్ధారించడానికి ఆర్థిక ప్రణాళిక ముఖ్యమైనది. ఈ అవసరాన్ని తీర్చడానికి వ్యక్తులు పెట్టుబడి పెట్టబడిన పెట్టుబడి భద్రత మరియు వృద్ధి రెండింటినీ అందించే పెట్టుబడి ఎంపికల కోసం చూస్తున్నారు. ఈ అవసరాన్ని తీర్చడానికి, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ ఒక ప్రత్యేకమైన దీర్ఘకాలిక పొదుపు ఉత్పత్తిని ప్రారంభించింది - ఐసిఐసిఐ ప్రూ గిఫ్ట్ సెలెక్ట్, సంపదను కాపాడుకుంటూ హామీనిచ్చే ఆదాయాన్ని అందించడానికి రూపొందించబడిన ఉత్పత్తి.
ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ మిస్టర్ అమిత్ పాల్టా మాట్లాడుతూ, "కస్టమర్లు వారి దీర్ఘకాలిక ఆర్థిక ఆకాంక్షలను నిశ్చయంగా సాధించడంలో సహాయం చేయడమే మా లక్ష్యం. ఉత్పత్తి ఫ్లెక్సిబిలిటీని అందిస్తుంది, కస్టమర్లు తమ హామీ ఇవ్వబడిన ఆదాయం యొక్క వ్యవధిని ఎంచుకోవడానికి అనుమతిస్తుంది, అదే సమయంలో మెచ్యూరిటీపై పన్ను-సమర్థవంతమైన పద్ధతిలో ఏకమొత్తాన్ని కూడా పొందుతుంది. పెరుగుతున్న ఆదాయ లక్షణం, వార్షికంగా 5% సమ్మేళనం, వారు ద్రవ్యోల్బణాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయ పడుతుందన్నారు.


## పారిమ్యాచ్ కొత్త గేమ్‌లో సునీల్ నరైన్




వినియోగదారుల ప్రయాణంలోకి బ్రాండ్ అంబాసిడర్లను తీసుకు రావడం ప్రేక్షకులతో లోతైన సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి ఒక శక్తివంతమైన మార్గంగా మారింది. స్పోర్ట్స్ సిమ్యులేషన్స్‌లో అయినా లేదా లైఫ్స్టైల్ యాప్లలో అయినా, గుర్తించదగిన వ్యక్తిత్వాన్ని కలిగి ఉండటం బ్రాండ్ లాయల్టీని పెంచడమే కాకుండా వినియోగదారు నిశ్చితార్థాన్ని కూడా నడిపిస్తుంది.
ఐగేమింగ్ రంగంలో, ఈ విధానం తరచుగా ఐకానిక్ అథ్లెట్లపై దృష్టి పెడుతుంది, వారి ప్రభావం మైదానం దాటి విస్తరించి ఉంటుందివారిని బ్రాండ్ యొక్క శాశ్వత చిహ్నాలుగా మారుస్తుంది. #1 గ్లోబల్ గేమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన పారిమ్యాచ్, క్రికెట్ సంచలనం నికోలస్ పూరన్ మరియు మిస్టరీ బౌలర్ సునీల్ నరైన్ వంటి క్రీడా దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఈ దృష్టికి ప్రాణం పోస్తుంది. ఈ సహకారాలు బ్రాండ్ గుర్తింపును బలోపేతం చేస్తాయి మరియు అభిమానులను వారు ఇష్టపడే క్రీడలు మరియు అథ్లెట్లకు దగ్గర చేస్తాయి.
గేమ్స్ మరియు బెట్టింగ్ అనుభవాలు రెండింటిలోనూ పారిమ్యాచ్ తన బ్రాండ్ అంబాసిడర్లను ఏకీకృతం చేస్తుంది. లీనమయ్యే క్రికెట్-నేపథ్య ఆటల నుండి వాస్తవ ప్రపంచ ప్రదర్శనలతో ముడిపడి ఉన్న ప్రత్యేక మార్కెట్ల వరకు, డిజిటల్ ప్రదేశంలో క్రీడా చిహ్నాలతో ప్రేక్షకులు ఎలా సంభాషిస్తారో పారిమ్యాచ్ పునర్నిర్వచించింది.

# అగ్రస్థానంలో మారుతి సుజుకి వ్యాగన్ఆర్

న్యూఢిల్లీ : మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ 24-25 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా వ్యాగన్ఆర్‌ను సగర్వంగా ప్రకటించింది, ఈ సంవత్సరంలో 1,98,451 యూనిట్లు అమ్ముడయ్యాయి. 33.7 లక్షలమంది సంతోషకరమైన కస్టమర్లతో, మారుతి సుజుకి వ్యాగన్ఆర్ వరుసగా 4 సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారుగా కిరీటాన్ని పొందింది. భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారుగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ, దేశవ్యాప్తంగా మిలియన్ల మంది హృదయాలను కైవసం చేసుకోవడం కొనసాగించే విశ్వసనీయ, విశాలమైన, ఫీచర్-ప్యాక్డ్ మరియు ఇంధన-సమర్థవంతమైన హ్యాచ్ బ్యాక్‌గా వ్యాగన్ఆర్ తన మనోహరమైన ఆకర్షణను బలపరుస్తుంది.
మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, "భారత ఆటోమోటివ్ మార్కెట్‌లో వ్యాగన్ఆర్ యొక్క సుస్థిర నాయకత్వం 25 సంవత్సరాలుగా బలమైన కస్టమర్ నమ్మకాన్ని మరియు సాటిలేని విలువ ప్రతిపాదనను నొక్కి చెబుతుంది. వాస్తవానికి, ప్రతి 4 మంది వ్యాగన్ఆర్ కస్టమర్లలో ఒకరు భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారును తిరిగి కొనుగోలు చేస్తారన్నారు. "భారత ఆటోమొబైల్ పరిశ్రమలో హ్యాచ్‌బ్యాక్‌లు అంతర్భాగంగా ఉన్నాయి. వ్యాగన్ఆర్‌యొక్క స్థిరమైన నాయకత్వం, వరుసగా నాలుగు సంవత్సరాలుగా అత్యధికంగా అమ్ముడవుతున్న వాహనంగా దాని స్థానాన్ని కాపాడుకోవడం, దీర్ఘకాలిక పరిశ్రమ వృద్ధిని నడిపించడంలో ఈవిభాగం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. ముందుచూపుతో, ఈ సెగ్మెంట్ భారతదేశంలోని ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతుంది."అన్నారు.




## భారీ అమ్మకాలు నమోదు చేసిన ఆడి ఇండియా క్యూ1 2025




ముంబై: జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆడి 2025 మొదటి త్రైమాసికంలో 1,223 యూనిట్లు రిటైల్ చేయడంతో సానుకూల పనితీరును ప్రతిబింబిస్తూ తన విక్రయ గణాంకాలను ప్రకటించింది. ఇది క్యూ 1 2024తో పోలిస్తే 17% వృద్ధిని సూచిస్తుంది, ఇది లగ్జరీ కార్ మార్కెట్లో బ్రాండ్ యొక్క పెరుగుతున్న డిమాండ్ను నొక్కి చెబుతుంది.
ఆకట్టుకునే క్యూ 1 2025 ఫలితాలు ఆడి ఇండియా తన వైవిధ్యమైన ఉత్పత్తి పోర్ట్ఫోలియో మరియు పునరుద్ధరించబడిన సరఫరా గొలుసు స్థిరత్వాన్ని ఉపయోగించుకోవడానికి చేసిన విజయవంతమైన ప్రయత్నాలను హైలైట్ చేస్తాయి.
ఆడి క్యూ7 మరియు ఆడి క్యూ8 వంటి మోడళ్లకు నిరంతర జనాదరణ లభించడం ఈ వృద్ధికి కీలకమైన సహకారాన్ని అందించింది. ఆడి ఇండియా భారతీయ రోడ్లపై 100,000 కార్ల మైలురాయిని జరుపుకున్న గత సంవత్సరం నుండి ఈ పనితీరు ఊపందుకుంది.
ఆడి ఇండియా హెడ్ మిస్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ మాట్లాడుతూ, "మొదటి త్రైమాసిక ఫలితాలతో 2025ని సానుకూలంగా ప్రారంభించడం పట్ల మేము సంతోషిస్తున్నాము. గత సంవత్సరంతో పోల్చితే ఈ వృద్ధి ఆడి బ్రాండ్పై మా కస్టమర్లు కలిగి ఉన్న విశ్వాసాన్ని మరియు మా ఉత్పత్తి పోర్ట్ఫోలియో యొక్క బలాన్ని నొక్కి చెబుతుంది. భారతదేశంలో చలనశీలత అసాధారణమైన ఉత్పత్తులు మరియు అనుభవాలను అందించడంలో స్థిరంగా ఉంటుంది, ఎందుకంటే మేము రాబోయే సంవత్సరంలో సానుకూల పనితీరు కోసం ప్రయత్నిస్తామన్నారు.

# విదేశీ విద్యార్థులపై అమెరికా ఏఐ నిఘా

అమెరికా: క్యాంపస్ ఆందోళనల్లో క్రియాశీలంగా వ్యవహరించిన అమెరికాలోని విదేశీ విద్యార్థులకు అక్కడి విదేశాంగశాఖ హెచ్చరి కలు జారీ చేసిన విషయం తెలిసిందే. కేవలం ఆందోళనల్లో పాల్గొన్న వారినే కాకుండా అక్కడి దృశ్యాలను, జాతి వ్యతిరేక సందేశాలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసిన వారిని స్వచ్ఛందంగా దేశం విడిచి వెళ్లిపోవాలంటూ ఈమెయిల్స్ పంపినట్లు అధికారులు పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలో ఓ కీలకమైన విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ అనుకూల ఉగ్రవాద గ్రూపులకు మద్దతిస్తున్న విదేశీ విద్యార్థులను గుర్తించడానికి.. వారిపై నిఘా పెట్టడానికి అమెరికా ప్రభుత్వం ఏఐ సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉగ్రవాద అనుకూల పోస్ట్‌లు, స్టోరీలకు ఇన్‌స్టాలో లైక్ కొట్టినా దొరకబుచ్చుకునేలా ట్రంప్ యంత్రాంగం సాంకేతికతను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నాయి.

యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో నాయకత్వంలో అధికారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసిన నాటినుంచి ఇప్పటివరకు వారికి మద్దతుగా ఎవరెవరు సోషల్ మీడియా ఖాతాల్లో పోస్ట్‌లు చేశారు, ఎవరు వాటిని లైక్, షేర్ చేశారనే విషయాలు తెలుసుకోవడానికి విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలను స్కాన్ చేస్తున్నట్లు యాక్సియోస్ అనే నివేదిక వెల్లడించింది. నివేదికలోని వివరాల ప్రకారం.. విదేశీ విద్యార్థుల సోషల్ మీడియా ఖాతాలపై కొంతకాలంగా ఏఐ నిఘా కొనసాగుతోంది. విద్యార్థులు వారు చేసిన పోస్ట్‌లను తొలగించినప్పటికీ ప్రభుత్వ విభాగాల వద్ద వాటి స్క్రీన్‌షాట్‌లు ఉంటాయి.

ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికాకు వ్యతిరేకంగా ఉన్న అన్ని విషయాలపై ఉక్కుపాదం మోపారు. ఇందులోభాగంగానే జాతి వ్యతిరేక ప్రచారానికి పాల్పడుతున్న వారి సోషల్ మీడియా ఖాతాలను అమెరికా విదేశాంగ శాఖ జల్లెడ పడుతోంది. ఒకవేళ అదే నిజమని తేలితే ఆ విద్యార్థులకు అమెరికాలో చదువుకునే వీల్లేకుండా తక్షణమే స్వదేశానికి పంపించే యోచనలో ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈమేరకు అమెరికా విదేశాంగశాఖ, కాన్సులేట్ అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువరించింది. ఈ మేరకు హెచ్చరిక సందేశాలు అందుకున్నవారు.. తమ స్వదేశాలకు వెళ్లేందుకు సీబీపీ హోమ్ యాప్ ఉపయోగించుకోవచ్చని తెలిపింది.




# బీజేపీ అధికారంలోకి రాకుంటే పార్లమెంట్ కూడా వక్ఫ్ వశం

- 123 స్థలాలను కాంగ్రెస్ వక్ఫ్‌కి కట్టబెట్టింది
- పార్లమెంట్‌ని వక్ఫ్ నుంచి మోడీ కాపాడారు
- కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన కిరణ్ రిజిజు
- వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరం
- సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ప్రశ్నిస్తారా?

న్యూఢిల్లీః చారిత్రాత్మక వక్ఫ్ బిల్లును కేంద్రం లోక్సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ, మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బిల్లును సభ ముందుంచారు. రిజిజు ప్రసంగం ప్రారంభించిన వెంటనే ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి ప్రయత్నించాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పై కేంద్రమంత్రి నిప్పులు చెరిగారు. 2014లో బీజేపీ అధికారంలోకి రాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్, విమానాశ్రయ భూములను వక్ఫ్ ఇచ్చేదని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంట్ ని వక్ఫ్ స్వాధీనం చేసుకోవడాన్ని ఆపేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టానికి చేసిన మార్పులు ఇతర చట్టాల కన్నా అధిక ప్రభావం చూపించినందున వక్ఫ్ బిల్లుకు కొత్త సవరణలు అవసరమని రిజిజు అన్నారు.

కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతమయ్యేవని అన్నారు. 123 ఆస్తుల్ని కాంగ్రెస్ వక్ఫ్ బోర్డుకు కట్టబెట్టిందని చెప్పారు. వక్ఫ్ చట్టంలోని లోపాలు అనేక ఉల్లంఘనలకు కారణమైందని అన్నారు. ఈ బిల్లు పేద ముస్లింలు, పిల్లలు, మహిళలకు ప్రయోజనాలు చేకూరుస్తుందని, వక్ఫ్ బోర్డు కింద ఆస్తుల నిర్వహణలో జవాబుదారీతనం, పారదర్శకతను నిర్ధారిస్తుందని కిరణ్ రిజిజు వెల్లడించారు. 1954లో తొలిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చింది. అది అప్రజాస్వామికం అని ఆనాడు ఎవరూ చెప్పలేదు. పార్లమెంట్ ఉభయ సభ్యులతో కూడిన జేపీసీకి అభినందనలు. మొత్తం 284 ప్రతినిధులు, 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు జేపీసీలో తమ వాదనలు వినిపించాయి. మేం బిల్లులో కొన్ని సానుకూల మార్పులు చేస్తే.. మమ్మల్ని ఎందుకు ప్రశ్నిస్తున్నారు. ఈ బిల్లు తీసుకురాకపోతే.. కొందరు పార్లమెంట్ భవనాన్ని కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటారు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ స్పందనకు గతంలో ఏఐయూడీఎఫ్ చీఫ్ బద్రుద్దీన్ అజ్మల్ చేసిన వ్యాఖ్యలు కారణం. దేశ రాజధానిలోని పార్లమెంట్ భవనం, దాని పరిసర ప్రాంతాలు వక్ఫ్ ఆస్తికి సంబంధించినవని అజ్మల్ అప్పట్లో వాదించారు.'వక్ఫ్ బిల్లు ముస్లిం సమాజానికి చెందిన మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదు. ఇది కేవలం ఆస్తుల నిర్వహణకు సంబంధించిన విషయం మాత్రమే. ఈ బిల్లుకు మద్దతు ఇచ్చేవారు, వ్యతిరేకించేవారు ఎప్పటికీ గుర్తుండిపోతారు. పేద ముస్లింలకు వక్ఫ్ ఆస్తులను ఉపయోగించాలి. వారిని అలా వదిలేయకూడదు. వారి ఉన్నతి కోసం మోదీ ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటే ఎందుకు వ్యతిరేకిస్తున్నారు..? ముస్లిం ప్రతినిధులు ఆ బిల్లును ఆహ్వానించారు. వీలైనంత త్వరగా దీనికి ఆమోదం లభించాలని ఆ వర్గంలోని పేదలు కోరుకుంటున్నారు. అలాగే రిజిస్టర్ చేసిన ఆస్తి విషయంలో ఎవరూ జోక్యం చేసుకోరు. ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ముస్లిం మహిళలు, పిల్లలకు వారి హక్కులు దక్కుతాయి. ప్రభుత్వ భూమి విషయంలో



వివాదం తలెత్తితే కలెక్టర్ కంటే పైస్థాయి వ్యక్తి తీర్పు ఇవ్వాలంటూ జేపీసీ చేసిన ప్రతిపాదనను మేం అంగీకరించాం" అని రిజిజు స్పష్టత ఇచ్చారు. మరోవైపు విపక్షాలు దీనిని వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లుకు వ్యతిరేకంగా కోల్ కతాలో మార్చ్ జరిగింది.

1970 నుండి ఢిల్లీలో పార్లమెంట్ భవనంతో సహా అనేక ఆస్తులకు సంబంధించిన కేసులు నడుస్తున్నాయని, ఢిల్లీ వక్ఫ్ బోర్డు వీటిని క్లెయిమ్ చేసింది, ఈ కేసు కోర్టులో ఉంది, అప్పటి యూపీఏ ప్రభుత్వం 123 ఆస్తుల్ని డీనోటిఫై చేసి వక్ఫ్ బోర్డుకు ఇచ్చిందని కిరణ్ రిజిజు అన్నారు. ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టకపోతే, మనం కూర్చున్న పార్లమెంట్ కూడా వక్ఫ్ ఆస్తిగా క్లెయిమ్ చేస్తారని అన్నారు. ప్రధాని మోడీ అధికారంలోకి రాకుంటే మిగతా ఆస్తుల్ని కూడా వక్ఫ్ బోర్డుకు అప్పగించేవారని ఆయన చెప్పారు.

## కార్యనిర్వాహక వ్యవస్థ కీలకం: రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్



ప్రభుత్వమే అంతిమమైందని రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పాలన అనేది కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారా మాత్రమే సాగుతుందని, న్యాయస్థానాల వల్ల కాదన్నారు. 'నీట్' కేంద్రీకరణపై గతంలో సుప్రీం కోర్టు తీర్పును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రస్తావించిన సమయంలో రాజ్యసభ ఛైర్మన్ ఈ విధంగా స్పందించారు. రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో డీఎంకే సభ్యురాలు కనిమొళి ఎన్‌వీఎన్ సోమూ మాట్లాడుతూ.. జాతీయ అర్హత పరీక్ష 'నీట్'ను వికేంద్రీకరించాలని డిమాండు చేశారు.

దీనిని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తోసిపుచ్చారు. గతంలో దీనిపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన ఆయన, కేంద్రీకృత విధానాన్ని న్యాయస్థానం కూడా సమర్థించిందన్నారు. ఈ క్రమంలోనే జోక్యం చేసుకున్న ఛైర్మన్.. ప్రజాస్వామ్యంలో పాలన కేవలం కార్యనిర్వాహక వ్యవస్థ ద్వారానే సాగుతుందన్నారు. ఎందుకంటే.. ఎగ్జిక్యూటివ్ అనేది పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుందన్న ఆయన.. ఇది ఇతర ఏజెన్సీల ద్వారా ఎలా కొనసాగుతుందని ప్రశ్నించారు.


## నియంత్రణ రేఖను దాటొచ్చి పాక్ ఆర్మీ కాల్పులు

### దీటుగా బదులిచ్చిన భారత సైన్యం



భారత్-పాక్ సరిహద్దు వద్ద అలజడి చోటుచేసుకుంది. దాయాది దేశ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో నియంత్రణ రేఖ వద్ద వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడిందని భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. "ఏప్రిల్ 1న కృష్ణ ఘాటి సెక్టార్ వద్ద పాక్ ఆర్మీ చొరబాట్లకు పాల్పడింది. దాంతో అక్కడ మందుపాతర పేలిన ఘటన చోటుచేసుకుంది. తరువాత పాక్ సైన్యం కాల్పులు జరిపి, ఒప్పందాన్ని ఉల్లంఘించింది. ఈ ఘటనపై మా ఆర్మీ దీటుగా బదులిచ్చింది. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉంది" అని పేర్కొన్నాయి. ఈ ఘటనపై ప్రాణనష్టం గురించి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

## రష్యాను టెన్షన్ పెడుతున్న కొత్త వైరస్



మాస్కో: రష్యాలో మరో కొత్త వైరస్ విజృంభిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు మీడియా సంస్థలు వెల్లడించాయి. అంతుచిక్కని వైరస్ కారణంగా రష్యా ప్రజలకు విపరీతమైన దగ్గుతో నోటిలో నుంచి రక్తం పడుతుందనే కథనాల్లో పేర్కొన్నాయి. వీరికి కోవిడ్ టెస్టులు చేయగా.. నెగిటివ్ వచ్చిందని.. ఇది మరో కొత్త వైరస్ అయి ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేశాయి. మరోవైపు.. ఈ కథనాలను రష్యా అధికారులు ఖండించారు. వైరస్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదన్నారు. వివరాల ప్రకారం.. రష్యాలో మిస్టరీ వైరస్ విజృంభిస్తోందని మార్చి 29న పలు నివేదికలు వెలువడ్డాయి. అలెగ్జాండ్రా అనే మహిళ ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతుందని.. కొన్ని రోజులకు దగ్గుతున్న సమయంలో రక్తం పడుతున్నట్లు తెలిపిందని నివేదికలు వెల్లడించాయి. అక్కడి ప్రజలు తీవ్రమైన శ్వాసకోస సంబంధిత వ్యాధులతో.. దీర్ఘకాలిక జ్వరంతో బాధపడుతున్నారని తెలిపాయి. పలు నగరాల్లో ప్రజలు వారాలతరబడి జ్వరం, ఒళ్లు నొప్పులు, తీవ్ర దగ్గుతో బాధపడుతున్నారని పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఎన్ని మందులు వాడినప్పటికీ తగ్గుదల కనిపించట్లేదని ఆందోళన వ్యక్తంచేశాయి. ఇదే సమయంలో మరికొందరు నెటిజన్లు తాము తీవ్రమైన రక్తంతో కూడిన దగ్గుతో బాధ పడుతున్నట్లు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. అలాగే, తాము కోవిడ్ టెస్టులు చేపించుకున్నప్పటికీ పాజిటివ్ రాలేదని చెప్పుకొచ్చారు. ఈ వైరస్ కారణంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్టు తెలిపారు.

## ట్రంప్ ఎఫెక్ట్.. అక్రమ వలసలపై సరికొత్త రికార్డ్!

- మెక్సికో సరిహద్దులో కనిపించని అక్రమ వలసదారుల జాడ
- మార్చిలో రికార్డ్ స్థాయిలో పడిపోయిన అక్రమ వలసలు



డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపారు. మెక్సికో సరిహద్దులో సైన్యాన్ని దింపి అక్రమ వలసలకు అడ్డుకట్ట వేశారు. అక్రమంగా అమెరికాలోకి ప్రవేశించిన అనేక దేశాల ప్రజలను పట్టుకుని తిరిగి పంపించేశారు. ఇందులో భారత పౌరులను కూడా తిరిగి పంపించేసింది. ఇక అక్రమ వలసలపై అమెరికా ప్రభుత్వం ప్రాథమిక డేటాను మంగళవారం విడుదల చేసింది. ఈ రిపోర్టు ప్రకారం అమెరికా-మెక్సికో సరిహద్దులో కనిష్ట స్థాయికి అక్రమ వలసదారుల సంఖ్య పడిపోయిందని పేర్కొంది. ఇప్పటి వరకు ఇదే అత్యల్ప స్థాయి అని తెలిపింది. ఇదిలా ఉంటే తాజాగా సరిహద్దులో మరిన్ని సైనిక దళాలను రంగంలోకి దింపింది. సరిహద్దులో ఇనుప కంచెలను మరింతగా పెంచారు. మార్చి నెలలో సరిహద్దు దగ్గర దాదాపు 7,180 మంది వలసదారులను అరెస్టు చేసినట్లు వెల్లడించింది. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్ప రికార్డ్ అని కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ ఒక ప్రకటనలో తెలిపింది. మార్చి నెలకు సంబంధించిన పూర్తి గణాంకాలు త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. 2025, జనవరి 20న అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన ఆంక్షలు విధించారు. 2017-2021 తొలి అధ్యక్ష పదవి కాలంలో కూడా ఇలాంటి ఆంక్షలనే ట్రంప్ విధించారు. అప్పుడు కూడా గణనీయంగా అక్రమ వలసలు తగ్గాయి.

# ప్రతీకార సుంకాలు.. ఏడాదికి రూ.51లక్షల కోట్ల ఆదాయం?

భారత్ సహా అనేక దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధమైంది. మరికొన్ని గంటల్లోనే అధ్యక్షుడు ట్రంప్ వీటిపై ప్రకటన చేయనుండగా.. తక్షణమే అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో వీటి వల్ల అగ్రరాజ్యానికి ఏటా భారీ స్థాయిలో ఆదాయం సమకూరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వైట్‌హౌస్ వర్గాల ప్రకారం ఏటా 600 బిలియన్‌ల నుంచి 700 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నట్లు అంచనా.

**పదేళ్లలో 6 ట్రిలియన్ డాలర్లు..**

చైనా, కెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై 25శాతం సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇదివరకే స్పష్టం చేశారు. మరికొన్ని వస్తువులపై ఇవి భారీగా ఉండనున్నాయనే సంకేతాలు ఇచ్చారు. అయితే, వీటివల్ల అమెరికాకు ఏమేరకు ఆదాయం సమకూరుతుందనే విషయం ఆసక్తిగా మారింది. వీటిపై వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మాట్లాడుతూ.. కొత్త టారిఫ్‌ల వల్ల ఏటా 600 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా వేశారు. ఆటో టారిఫ్‌ల వల్ల మరో 100 బిలియన్ డాలర్లు వస్తాయన్నారు. మొత్తంగా వచ్చే పదేళ్ల కాలంలో 6 ట్రిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు పేర్కొన్నారు.

**భారీ ఆదాయం కష్టమే..!**

ఇదే విషయంపై చట్టసభ సభ్యులతో ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ మాట్లాడుతూ.. ఈ సుంకాలపై పరిమితి ఉంటుందని, ఆయ దేశాలతో చర్చల తర్వాత వీటిని తగ్గించే అవకాశం ఉందన్నారు. వైట్‌హౌస్ మాత్రం వీటి విధానానికి సంబంధించి అధికారికంగా ఎటువంటి వివరాలు వెల్లడించలేదు.



అయితే, వైట్‌హౌస్ వర్గాల అంచనా కంటే ఈ ఆదాయం తక్కువే ఉంటుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. వైట్‌హౌస్ వర్గాలు చెబుతున్నట్లుగా అంత ఆదాయం వచ్చే అవకాశం లేదని, 100బి.డాలర్ల నుంచి 200బి.డాలర్లు వస్తే అదృష్టమని మూడీ చీఫ్ ఎకానమిస్ట్ మార్క్ జాండీ పేర్కొన్నారు.

**పన్నుల భారమేనా..?**

దిగుమతులపై సరాసరి 20% పన్ను విధిస్తే ఒక్కో కుటుంబంపై అదనంగా 3400 డాలర్ల నుంచి 4200 డాలర్ల భారం పడనున్నట్లు యేల్ యూనివర్సిటీ నిపుణులు అంచనా వేస్తున్నారు. దేశీయంగా ఉత్పత్తులను పెంచడం వల్ల ఆ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్ విధానం కచ్చితంగా సరైందేనని వైట్‌హౌస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నప్పటికీ.. ప్రజలు, మిత్రదేశాలు మాత్రం ఈ సుంకాలను ముప్పుగానే భావిస్తున్నాయి.

# డీలిమిటేషన్‌పై ఆందోళన.. ప్రధానితో భేటీకి సమయం కోరిన స్టాలిన్



తమిళనాడు : లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కేంద్రంపై పోరాడుతున్నారు. తాజాగా డీలిమిటేషన్‌కు సంబంధించిన మెమోను సమర్పించడానికి ప్రధాని నరేంద్ర మోదీని స్టాలిన్ సమయం కోరారు. ఈమేరకు గతనెల 27న ఆయన మోదీకి ఒక లేఖ రాశారు. ఆ లేఖను స్టాలిన్ బుధవారం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు వివిధ పార్టీల నేతలతో ఇటీవల స్టాలిన్ అఖిలపక్ష సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. డీలిమిటేషన్‌పై పలు తీర్మానాలు చేశారు. ఈక్రమంలో దీనికి సంబంధించిన మెమోను అందించేందుకు మోదీని సమయం కోరినట్లు స్టాలిన్ తెలిపారు. ఈ కీలక అంశంపై మా వినతిని వినిపించేందుకు అత్యవసరంగా సమయం ఇవ్వాలని ఆయన ఈసందర్భంగా అభ్యర్థించారు. స్పందన కోసం ఎదురుచూస్తామన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన 2026లో జరగనుంది. ఇందుకు అనుసరించే విధివిధానాల వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందన్న ఆందోళన రేగుతోంది. ఇటీవల డీఎంకే నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామన్నారు. ఈసందర్భంగా తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకం కాదని ఆయన స్పష్టం చేశారు. న్యాయబద్ధంగా, పారదర్శకంగా డీలిమిటేషన్ చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఎలాంటి చర్చలు చేపట్టకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని కేంద్రం భావిస్తోందని, అది మనకు డేంజర్ బెల్ లాంటిదేనన్నారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ : ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత కేసు విచారణ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీలు మారినా ఉప ఎన్నికలు రావు అని రేవంత్ చేసిన వ్యాఖ్యలను బుధవారం విచారణలో ప్రత్యేకంగా ప్రస్తావించిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలే చేసింది. పవిత్రమైన చట్టసభలో ఈ వ్యాఖ్యలు చేయడం... రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ను సీఎం హోదాలో ఉన్న వ్యక్తి అపహాస్యం చేయడం కిందకే వస్తుంది. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయకుండా సీఎంకు హితవు చెప్పండి. ఎట్టిపరిస్థితుల్లో ఈ తరహా వ్యాఖ్యలను ఉపేక్షించబోం. అవసరమైతే కోర్టు ధిక్కారంగా భావించాల్సి వస్తుంది" అని సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని ఉద్దేశించి జస్టిస్ గవాయ్ అన్నారు. మేం అన్నీ ఆలోచించే కోర్టు ధిక్కార నోటీసులు ఇస్తున్నాం. అంతమాత్రాన మాకు అధికారాలు లేవని కాదు. అసెంబ్లీలో నాయకులు చేసే ప్రకటనలకు ఒక విలువ ఉంటుంది. అసెంబ్లీలో మాట్లాడే అంశాలను కోర్టులు కూడా తీసుకుంటాయి అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

గత బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సీఎం రేవంత్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని, పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ



విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. "వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారు. కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావు. గత బీఆర్ఎస్ హయాంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉంది. స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయి. ఏవీ మారలేదు. అలాంటప్పుడు అప్పుడు పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని వ్యాఖ్యానించారు.

# శాంతి చర్చలకు సిద్ధం.. కాల్పుల విరమణ పాటిస్తాం

### కేంద్రానికి మావోయిస్టుల ప్రతిపాదన

న్యూఢిల్లీ : మావోయిస్ట్ రహిత భారత్ నినాదంతో ఆపరేషన్ కగార్ను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది కేంద్ర హోం మంత్రిత్వ శాఖ. ఈ క్రమంలో గత 100 రోజుల్లో వివిధ ఎన్కౌంటర్లలో 120 మందికి పైగా మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. అదే సమయంలో మరోపక్క భారీగా దళ సభ్యులు లొంగిపోతున్నారు. ఈ క్రమంలో కేంద్ర, పలు రాష్ట్ర ప్రభుత్వాల ముందు మావోయిస్టులు శాంతి చర్చల ప్రతిపాదన ఉంచారు.



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాంతి చర్చలకు ప్రతిపాదిస్తే.. కాల్పుల విరమణకు సిద్ధమంటూ మావోయిస్ట్ కేంద్ర కమిటీ సంచలన ప్రకటన చేసింది. "ప్రజల కోసం ఎప్పుడైనా శాంతి చర్చలకు సిద్ధం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలి. ఆపరేషన్ కగార్ను వెంటనే నిలిపివేయాలి. ఛత్తీస్గఢ్, ఒడిషా, జార?ండ్, మధ్యప్రదేశ్, తెలంగాణలో జరుపుతున్న హత్యాకాండను ఆపాలి." .. శాంతి చర్చల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూల వాతావరణం కల్పించాలి. అప్పుడు మేం వెంటనే కాల్పుల విరమణ పాటిస్తాం" అని మావోయిస్ట్ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదలైంది. దీనికి కేంద్రం ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ఔషధాల ధరల పెంపు సరికాదు


### రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దీదీ పిలుపు



కోల్‌కతా : ఏప్రిల్ 1 నుంచి దేశీయంగా 900 రకాలకు పైగా ఔషధాల ధరల పెంపుపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఔషధాల ధరలు పెంచడం ఆమోదయోగ్యం కాద న్నారు. ఈ నిర్ణయాన్ని నిరసిస్తూ బెంగాల్ వ్యాప్తంగా ఏప్రిల్ 4-5 తేదీల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అత్యవసర ఔషధాల ధరలు పెంచితే సామాన్యులు వైద్య చికిత్సను ఎలా భరించగలరని ప్రశ్నించారు.

రోగులకు వైద్యులు మందులు రాసినప్పుడు వారు 40,50, 60 శాతం ఎక్కువ చెల్లించాల్సి ఉంటుందన్న దీదీ.. ప్రభుత్వం మందుల ధరలను ఎందుకు పెంచుతోందని అడిగారు. కేంద్రం నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మరోవైపు, శ్రీరామ నవమి వేడుకల వేళ అన్నివర్గాల ప్రజలు శాంతిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి వదంతులను పట్టించుకోవద్దని విజ్ఞప్తి చేశారు.

## మహాత్మ గాంధీ ముని మనవరాలు కన్నుమూత



నవ్సరి : మహాత్మా గాంధీ ముని మనవరాలు నీలం బెన్ పారిఖ్ మరణించారు. ఆయన నవ్సరిలో తుది శ్వాస విడిచారు. నీలాంబెన్ మహాత్మా గాంధీ కుమారుడు హరిదాస్ గాంధీ మనవరాలు. 93ఏళ్ల నీలం బెన్ నవ్సరి జిల్లాలోని అల్కా సొసైటీలో తన కుమారుడు డాక్టర్ సమీర్ పారిఖ్ ఇంట్లో నివసిస్తున్నారు. తన తల్లికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని, వయోభారంతోనే మరణించారని ఆమె కుమారుడు తెలిపారు. నీలాంబెన్ పారిఖ్ నిజమైన గాంధేయవాది. ఆమె తన జీవితమంతా కరుణ, సేవ, సమాజ అభ్యున్నతికి అంకితం చేసింది. నీలం బెన్ మహాత్మా గాంధీ కుమారుడు హరిదాస్ గాంధీ వారసురాలు. తన తల్లి రామిబెన్, తండ్రి యోగేంద్రభాయ్ పారిఖ్ నుండి పొందిన విలువలతో ప్రభావితమై, తన బాల్యం నుండే తన జీవితంలో గాంధేయ సూత్రాలను స్వీకరించారు..

మహాత్మా గాంధీ ఎల్లప్పుడూ సత్యం, అహింసా మార్గాన్ని అనుసరించినట్లే, నీలాంబెన్ కూడా తన జీవితాన్ని అదే విధంగా గడిపింది. మహిళా సంక్షేమం, మానవ సేవలో నిరంతరం పనిచేశారు. ఆమె తన జీవితాన్ని గాంధీ సూత్రాలను పాటిస్తూ గడిపారు. ఆమె అనేక సామాజిక సంస్థలతో కలిసి చురుగ్గా పనిచేసేవారు. మహిళా విద్య, స్వావలంబన, మహిళల ఆరోగ్యం పట్ల గణనీయమైన కృషి చేశారు.

నీలం బెన్ అంతిమ యాత్ర ఏప్రిల్ 2న ఉదయం 8 గంటలకు ఆమె కుమారుడు డాక్టర్ సమీర్ పారిఖ్ ఇంటి నుండి ప్రారంభమై వెరావల్ శ్మశానవాటిక వరకు సాగింది. ఆమె మరణంతో సమాజం నిజమైన, నిస్వార్థ సేవా దృక్పథం కలిగిన వ్యక్తిని కోల్పోయిందని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# భానుడి భగభగ...

### మారిన ప్రభుత్వ కార్యాలయాల ఆఫీస్ టైమింగ్స్



బెంగళూరు : మార్చి తొలి వారం నుంచి దేశంలోని పలు రాష్ట్రాల్లో సూర్యుడు నిప్పుల వర్షం కురిపి ిస్తున్నాడు. మాడు పగిలే ఎండల తో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈతరుణంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల ఆఫీస్ టైమింగ్స్ మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎవరో తరుముకొచ్చినట్టు ఈసారి చాలాముందు గానే ఎండాకాలం వచ్చిపడింది. ఫిబ్రవరి నుంచే సెగలూ పొగలూ ఎగజిమ్మిన సూరీడు అంతకంతకూ తన ప్రతాపాన్ని పెంచుతూ పోతున్నాడు.

రోజూ నమోదవుతున్న ఉష్ణోగ్రతలను చూస్తుంటే భారత వాతావరణ విభాగం (ఐఎండీ) హెచ్చరించినట్టు నిరుటికన్నా వేసవితాపం మరింత అధికంగా వుంటుందని అర్థమవుతోంది. ఇంచుమించు రోజూ 39-41 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలుంటున్నాయి.

ఈ నేపథ్యం లో కర్ణాటక ప్రభుత్వం కలబురగి డివిజన్లోని ఏడు జిల్లాల్లో, బెళగావి డివిజన్ లోని విజయపుర, బాగల్ కోట్ జిల్లాల్లో వేడిగాలుల కారణంగా 2025 ఏప్రిల్, మే నెలల్లో ప్రభుత్వ కార్యాలయ సమయాలను ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు మారుస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమావేశం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేత లతో సమావేశం అయ్యారు. కేటీఆర్, హరీష్ రావు తో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ నెల 27న వరంగల్లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. ఆ దిశగా ఫామ్ హౌస్ చేరుకుంటున్న బీఆర్ఎస్ మాజీ తాజా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ముఖ్య నేతలకు కేసీఆర్ సూచనలు చేస్తున్నారు. కాగా ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలతో ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో నిన్న(మంగళవారం) కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరుగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ ఏర్పాట్లపై వరంగల్ జిల్లా నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. పార్టీ స్థాపించి 25 ఏళ్ళ పూర్తవుతున్న సందర్భంగా పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ నాయకులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ఏర్పాట్లు, నిర్వహణ, జన సమీకరణ వంటి అంశాలపై కేసీఆర్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్జూబ్లీ సభ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వరంగల్ సభ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వరంగల్ సభను విజయవంతం చేస్తామని నేతలు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో అనేక సభలను నిర్వహించిన ఘనత వరంగల్లు ఉందని.. నాటి ఉద్యమ స్ఫూర్తితో మరోసారి పని చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో హైదరాబాద్తో పోటీపడేలా వరంగల్లు తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్దేనని కొనియాడారు.

# ఎర్ర కోటపై జెండా ఎగురవేస్తాం

● రిజర్వేషన్లు సాధించుకుంటాం ● జన గణనలో కుల గణనతో రిజర్వేషన్ల పెంపు

● రిజర్వేషన్ల పెంపు తీర్మానంతో దేశానికి దిక్సూచిగా తెలంగాణ

● బీసీ గర్జన సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రిజర్వేషన్లు పెంచాలనే బలహీన వర్గాల కోరిక అసంబద్ధమైన కోరిక కాదు... ధర్మబద్ధమైన కోరిక.. ఆ కోరిక నెరవేర్చేందుకు బీజేపీ ప్రభుత్వం ముందుకురావాలి.. అలా రాకుంటే ఎర్ర కోటపై జెండా ఎగురవేసి తామే రిజర్వేషన్లను సాధించుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా, ఉద్యోగాలతో పాటు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లులను తొమ్మిది షెడ్యూల్లో చేర్చాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్మంతర్లో నిర్వహించిన బీసీల పోరు గర్జన సభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మండు టెండల్లో, గడ్డ కట్టే చలిలో దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర స్ఫూర్తి, ఆ సమయంలో ఆయన ఇచ్చిన హామీ మేరకే తాము బలహీన వర్గాలకు రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలన్నా.. స్థానిక సంస్థల్లో ఇప్పుడున్న రిజర్వేషన్లు కొనసాగాలన్నా జన గణనలో కుల గణన జరగాల్సిందేనని సీఎం అన్నారు. ఎప్పుడు అధికారంలోకి వచ్చినా జన గణనలో కుల గణన చేపడతామని కాంగ్రెస్ పార్టీ విధానపరమైన నిర్ణయం తీసుకుందని ఆయన గుర్తు చేశారు. జన గణనలో కుల గణన చేర్చి దాని ఆధారంగా విద్యా, ఉద్యోగాల్లో మాత్రమే కాకుండా రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ ప్రకటించారని, ఆయన మాటను నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో 2023, డిసెంబరు 7న తాము అధికారం చేపట్టిన వంద రోజులు తిరగకముందే బలహీనవర్గాల లెక్కలు తేల్చేందుకు శాసనసభలో తీర్మానం చేశామని, ఏడాది తిరగకముందే కుల గణన పూర్తి చేసి 2024 ఫిబ్రవరి 4న ఆ వివరాలను శాసనసభలో పెట్టామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకే ఫిబ్రవరి నాలుగును సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం సాగిందని, తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేయమని గల్లీ నుంచి ఢిల్లీ వరకు యువత పోరాడితే నాటి దుర్మార్గ పాలకుడు ఏ మాత్రం పట్టించుకోలేదని ముఖ్యమంత్రి విమర్శించారు. ఎంత కొట్లాడినా.. ఎందరు మరణించినా నాటి పాలకుల చెవులకు ఎక్కలేదని, ఆ సమయంలో పాదయాత్ర చేస్తూ తండ్రీకొడుకుల ఉద్యోగాలు ఊడగొట్టమని తాను చెప్పిన మాటను విశ్వసించి దానిని చేసి చూపించారని సీఎం అన్నారు. మా ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి చిత్తశుద్ధిని చాటుకున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. బలహీన వర్గాల రిజర్వేషన్ల పెంపునకు వాళ్లు (బీజేపీ నేతలు) విధానపరంగా వ్యతిరేకులని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మండల్ కమిషన్ నియమిస్తే.. వీపీ సింగ్ మండల్ కమిషన్ దుమ్ము దులిపి ముందుకు తెచ్చారని సీఎం గుర్తు చేశారు. మండల్ కమిషన్పై బీజేపీ కుట్ర చేసి కమండల్ యాత్ర మొదలుపెట్టిందని, ఆ కమండల్ యాత్ర ప్రతినిధే నరేంద్ర మోదీ అని సీఎం విమర్శించారు. ఇందిరాగాంధీ దళిత, ఆదివాసీ వర్గాలకు చెందిన వారు కాకపోయినా ఆ వర్గాలకు అమ్మలా వ్యవహరించి.. రిజర్వేషన్లు, ఇళ్లు, భూస్వాముల దగ్గర ఉన్న వేల ఎకరాలు గుంజుకొని ఆ వర్గాలకు అందజేసిందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. అలా చేయబట్టే నేటికీ దళితులు, ఆదివాసీలు ఇళ్లలో ఇందిరమ్మ ఫొటోలు ఉన్నాయని సీఎం తెలిపారు. బలహీన వర్గాలను బలోపేతం చేయడానికి బీజేపీ వ్యతిరేకమని, ఆ వర్గాల లెక్కలు తేల్చాల్చి వస్తుందనే 2021లో చేయాల్సిన జనాభా లెక్కలను ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేపట్టడం లేదని సీఎం మండిపడ్డారు. రాహుల్ గాంధీ కుల గణన చేయాలని డిమాండ్ చేయడంతో 2025 వచ్చినా జన గణన చేయకుండా వాయిదా వేస్తున్నారని సీఎం ఆరోపించారు. బలహీన వర్గాలకు రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం తెలంగాణలో నిలబెట్టుకుందన్నారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు ఉండాల్సిందేనని, అందుకే తాము తెలంగాణలో కుల గణన చేపట్టి బీసీల లెక్క తేల్చామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యా, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లోనూ 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, పరిపాలనలోనూ బీసీలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో బీసీలకు విద్యా, ఉద్యోగాలు, చట్ట సభల్లో రిజర్వేషన్ల పెంపునకు శాసనసభలో తీర్మానాలు ప్రవేశపెట్టి అన్ని రాజకీయ పక్షాలను ఏకం చేసి ఏకగ్రీవ తీర్మానం చేశామని సీఎం గుర్తు చేశారు. కుల గణన చేపట్టి రిజర్వేషన్ల పెంపు తీర్మానాలు చేసి దేశానికే తెలంగాణ ఓ దిక్సూచిగా నిలిచిందని సీఎం అన్నారు. తెలంగాణలో తాము రిజర్వేషన్లు పెంచితే కేంద్ర ప్రభుత్వానికి, మోదీకి వచ్చిన ఇబ్బంది ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ అధికారంలో ఉన్న ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా ఏ రాష్ట్రంలోనూ కులగణన చేపట్టలేదని సీఎం విమర్శించారు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచుకుంటామని మేం కోరితే ఎందుకు ఒప్పుకోవడం లేదో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు.

కురుక్షేత్ర సంగ్రామానికి ముందు అయిదు ఊళ్ల కోసం కృష్ణుడు రాయబారానికి వచ్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయిననూ పోయి రావలె హస్తినకు అనే రీతిలోనే తాము హస్తినకు వచ్చామని... తెలంగాణలో ఆమోదించిన తీర్మానాలను పార్లమెంట్లో ఆమోదిస్తే 10 లక్షల మందితో సభ పెట్టి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సన్మానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మా గుండె చప్పుడు పంచుకోవాలని, మా అభిప్రాయాలు వినాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాపై ఆధిపత్యం చలాయించాలనుకున్న నిజాంలకు, గడీల దొరలకు ఏమైందో తెలుసుకోవాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి సూచించారు. బుక్కెడు బువ్వ పెట్టినా, మంచినీళ్లు ఇచ్చినా మర్చిపోని బలహీన వర్గాలను మీరెందుకు పట్టించుకోరని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. చట్టసభల్లో మెజారిటీ లేకపోయినా ట్రిపుల్ తలాక్, 370 రద్దు, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దేశ ప్రజలపై రుద్దారని సీఎం విమర్శించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు సమర్థించిన తీర్మానాలకు ఎందుకు అనుకూలంగా ఉండరని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ల పెంపుపై జంతర్మంతర్లో 15-16 పార్టీలు ఏకమై మద్దతు ప్రకటించినప్పుడు మీరెందుకు స్పందించరని బీజేపీ నేతలను సీఎం ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ బీసీల కోసం ప్రాణం ఇస్తామంటున్నారని, ఆయన ప్రాణం తమకు వద్దు.. వందేళ్లు ఆయన జీవించాలని... రిజర్వేషన్లు పెంచితే చాలునని సీఎం తెలిపారు. మా రాష్ట్రంలో రిజర్వేషన్లు పెంచుకునేందుకు తాము ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరామని, గుజరాత్ ,ఇతర రాష్ట్రాల్లో పెంపున అడగలేదని సీఎం అన్నారు. తాము గుజరాత్లో కుంట భూమి అడగడం లేదని, ఉద్యోగాలు ఇవ్వమనడం లేదని, తెలంగాణలో రిజర్వేషన్లు పెంచితే నరేంద్ర మోదీకి వచ్చే నష్టమేమిటో చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. మా పిల్లల చదువులు, ఉద్యోగాలు, పదవులకు రిజర్వేషన్లు అడిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు స్పందించరని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్ల పెంపు అనే ధర్మమైన డిమాండ్ కోసం తాము హస్తినకు వచ్చామని... ఇకపై ఢిల్లీకి రామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఒకనాడు ధర్మ యుద్ధ సభ పెట్టాలని మంద కృష్ణ మాదిగకు సూచించానని... అలా చేసి ఆయన విజయం సాధించారని.. పరేడ్ గ్రౌండ్లో బీసీలు ధర్మయుద్ధ సభ పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీసీ రిజర్వేషన్లు ఆమోదించకపోతే గద్దె దిగాలి.. లేకుంటే గల్లీలో ఆ పార్టీ గద్దెలను కూల్చాల్సిందేనని సీఎం అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచకపోతే ఎర్రకోటపై జెండా ఎగురవేసి రిజర్వేషన్లు సాధిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సభలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ తదితరులు ప్రసంగించారు.

## కంచ గచ్చిబౌలి భూమిపై
# స్పందించిన కేంద్ర ప్రభుత్వం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలో గల భూముల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. 400 ఎకరాల భూములను పరిరక్షించాలంటూ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్సీయూ) విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని బీజేపీ ఎంపీలు పార్లమెంటు ఉభయ సభల్లో సైతం లేవనెత్తారు. కంచ గచ్చిబౌలి భూములపై వాస్తవ నివేదికను పంపాల్సిందిగా తెలంగాణ అటవీ శాఖను తాజాగా కేంద్రం ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందించింది. ఈ నేపథ్యంలో న్యాయస్థానాల తీర్పులను పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్లాలని, అటవీ చట్టాలకు లోబడి చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని ఈ భూమికి సంబంధించిన వాస్తవ నివేదిక వివరాలను, తీసుకున్న చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలని కేంద్రం పేర్కొంది.

## హెచ్సీయూ భూముల అమ్మకాన్ని నిరసిస్తూ
## బిజెపి మహిళా మోర్చా సెక్రటేరియట్ ముట్టడి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయకుండా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలకోట్లకు అమ్మడానికి కుట్ర పన్నుతోంది. విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టి, పర్యావరణ విధ్వంసం చేస్తున్న చర్యలను, వన్యప్రాణులను హాని తలపెడుతున్న దమనకాండను నిరసిస్తూ బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి గారి నాయకత్వంలో మహిళా కార్యకర్తలు తెలంగాణ సెక్రటేరియట్ను ముట్టడించారు. అయితే, శాంతియుతంగా నిరసన తెలిపిన వందమందికి పైగా మహిళా కార్యకర్తలు పోలీసులు అక్రమంగా చేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. మహిళా కార్యకర్తలపై పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరించడం దుర్మార్గ చర్య. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనం. హెచ్ సీయూ 400 ఎకరాల భూమి అమ్మకం విషయంలో భారతీయ జనతా పార్టీతో పాటు విద్యార్థులు, పర్యావరణ వేత్తలు, సామాజిక ఉద్యమకారులు రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తు న్నారు. హెచ్సీయూ విద్యార్థులు నిరసన చేపడుతున్న వేళ విద్యార్థులపై విచక్షణాంˆహితంగా లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తోంది. భారీ బందోబస్తు మధ్య వందలాది జేసీబీలతో అడవులను తొలగించి, వన్యప్రాణుల నివాసాలను తుడిచిపెట్టి, విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టడం, పర్యావరణానికి హాని తలపెట్టాలని చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య. హెచ్సీయూకి చెందిన 400 ఎకరాల భూములను విశ్వవిద్యాల యానికే అప్పగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోంది. పచ్చని అడవిని నాశనం చేసి, భూములను విక్రయించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్ర లను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి కోరారు.

# తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత ఆలస్యం

● నేడు మంత్రివర్గం ప్రమాణం చేసే అవకాశం ఉందని అధికార పార్టీ నేతల వెల్లడి

● ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో తమకు ప్రాతినిధ్యం ఉండాలని పట్టు ● మంత్రివర్గంలో అవకాశం కల్పించాలంటూ అధిష్ఠానంపై ఆశావహుల ఒత్తిడి ● తాజాగా కాంగ్రెస్ అధిష్టానానికి జానారెడ్డి లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వంలతో మంత్రివర్గ విస్తరణపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. నేడు మంత్రివర్గం ప్రమాణం చేసే అవకాశం ఉందని అధికార పార్టీ ముఖ్యులు చెప్తూ వస్తున్నా.. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో తమకు ప్రాతినిధ్యం ఉండాలని పట్టుపడుతుండటం, ఇదే విషయమై సీనియర్ నేత జానారెడ్డి తాజాగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్కు లేఖ రాయడం వంటి పరిణామాల నేపథ్యంలో విస్తరణపై సందిగ్ధత నెలకొంది. మంత్రులుగా నలుగురి పేర్లు ఖరారైనట్లు ప్రచారం జరిగినప్పటికీ..పార్టీ అధిష్ఠానం నిర్ణయం వెలువడే వరకు ఏమీ చెప్పలేమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడొకరు పేర్కొనడం కూడా ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచింది. మంత్రివర్గంలో ఇంకా ఆరు స్థానాలు భర్తీ చేయాల్సి ఉంది. ఈ విషయమై రాష్ట్ర నేతలు అధిష్ఠానంతో పలు దఫాలుగా చర్చలు జరిపినా కొలిక్కి రాలేదు. గత నెల 24న ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు రాహుల్గాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులతో సీఎం రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సమావేశమై ఇదే విషయమై చర్చించారు. ఈ విడత విస్తరణలో నలుగురికి అవకాశం కల్పించాలని సమావేశంలో అధిష్ఠానం నిర్ణయించిందని, సుదర్శన్రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి, జి.వివేక్, శ్రీహరి ముదిరాజ్ల పేర్లు ఖరారయ్యాయని..మార్చి 29 లేదా ఏప్రిల్ 3న ప్రమాణ స్వీకారం జరిగే అవకాశం ఉందనే ప్రచారం జరిగింది. అయితే..ఆ సమావేశంలో ఈ నలుగురితోపాటు మరికొందరి పేర్లపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ముఖ్యంగా కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉన్నందున.. కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకొంటే సోదరులిద్దరూ ఒకే కేబినెట్లో ఉంటారని, ఇది సరైంది కాదని రాహుల్గాంధీ అభిప్రాయపడినట్లు సమాచారం. అధికారంలోకి వస్తే మంత్రివర్గంలోకి తీసుకొంటామని ఎన్నికల ముందు కొందరికి హామీ ఇచ్చామని.. రాజగోపాల్రెడ్డి, వివేక్లు ఈ జాబితాలో ఉన్నారనే అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కొందరు నేతలు వ్యక్తంచేసిన మీదట తుది నిర్ణయాన్ని తాము తెలియజేస్తామని అధిష్ఠానం రాష్ట్ర నేతలతో చెప్పినట్లు తెలిసింది. ఈ సమావేశం తర్వాత మాదిగ సామాజికవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మంత్రివర్గంలో తమకు సరైన ప్రాతినిధ్యం లేదని, ఇంకొకరికి అవకాశం కల్పించాలని అధిష్ఠానాన్ని కోరారు. మరోవైపు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్రెడ్డిలు మంత్రివర్గంలో స్థానాన్ని ఆశిస్తూ పలు దఫాలు అధిష్ఠాన పెద్దలను కలిశారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్లకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, ఈ జిల్లాలకు అవకాశం ఇవ్వాలని వారిద్దరితోపాటు మరికొందరు ఎమ్మెల్యేలూ ఏకరవు పెట్టారు. తాజాగా వీరి తరఫున జానారెడ్డి కేసీ వేణుగోపాల్కు లేఖ రాశారు. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించాలని జానారెడ్డి ఆ లేఖలో కోరారు. ఇంకోవైపు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అధిష్ఠానంలోని ముఖ్యులను కలిసినట్లు తెలిసింది. తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, పార్టీలు మారి ఎన్నికలకు ముందు చేరిన వారికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తే.. పార్టీలోనే కొనసాగుతున్న తమలాంటి వారి పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తంచేసినట్టు సమాచారం. అలాగే లంబాడా సామాజికవర్గంతో పాటు మైనార్టీలు కూడా తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. శ్రీహరి ముదిరాజ్తో పాటు బీసీల నుంచి మరొకరిని తీసుకోవాలని ఆ సామాజికవర్గ నేతలూ అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో విస్తరణపై ప్రతిష్టంభన కొనసాగే అవకాశాలు కన్పిస్తున్నాయని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. లోక్సభలో కేంద్రం వక్ఫ్బిల్లు ప్రవేశపెట్టిన నేపథ్యంలో మూడు రోజులపాటు ఎంపీలందరూ తప్పక హాజరుకావాలని కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆ వ్యవహారం పూర్తయ్యేవరకు మంత్రివర్గ విస్తరణ గురించి అధిష్ఠానం ఏమీ చెప్పకపోవచ్చని అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వినిపిస్తోంది.

## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును పొడిగించిన
# తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పొడిగింపు నిర్ణయం తీసుకుంది.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

● ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కదా? ● కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు

● మోడీ ప్రభుత్వాన్ని అడిగి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచారా? ● నిలదీయాల్సింది పోయి కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీలో ధర్నా పేరుతో డ్రామాలాడుతారా? ● బీసీలుసహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం

● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉందనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రకటనలు తెలిపారు. బుధవారం హైదరాబాద్ లో విడుదల చేసిన ప్రకటన విడుదల చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు... ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు. నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమే.

మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరారు.

## గ్రూప్-1లో సత్తా చాటిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు

### ఉద్యోగులను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ యాజమాన్యం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: టీజీపీఎస్సీ గ్రూప్-1 పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు పొంది కొలువులు సాధించిన తమ ఉద్యోగుల పిల్లలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో నారాయణపేట డిపోనకు చెందిన కండక్టర్ ఎరుకలి శ్రీనివాస్ కూతురు వీణ 118 వ ర్యాంకును.. టీఐ-2 గా పనిచేస్తున్న వాహిద్ కూతురు ఫాహిమినా ఫైజ్ 126 ర్యాంకును, వనపర్తి డిపోలో పనిచేస్తోన్న టీఐ-2 ఎస్.బాల్ రెడ్డి, కండక్టర్ బి.పుష్పలతల కుమారుడు రాఘవేంద్రరెడ్డి 143 ర్యాంకును సాధించారు. హైదరాబాద్ బస్ భవన్లో బుధవారం గ్రూప్-1లో మెరిసిన వీణ, ఫాహిమినా ఫైజ్, రాఘవేంద్రరెడ్డిలతో పాటు వారి కుటుంబ సభ్యులను టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ఘనంగా సన్మానించారు. అనంతరం అసమాన ప్రతిభను కనబరిచి గ్రూప్-1 ఉద్యోగాలు సాధించిన వారికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయి సివిల్ సర్వీస్ కొలువుగా భావించే గ్రూప్-1లో ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థకు వారి తల్లిదండ్రుల చేస్తోన్న సేవ, కష్టించే తత్వాన్ని ఆదర్శంగా తీసుకుని.. నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఉషా దేవి, డిప్యూటీ సీపీఎం శీరిష, నారాయణపేట డీఎం లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పోరాటం ఎందుకు..? ఎవరి కోసం?

● పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ● రేవంత్ చేతిలో పావులుగా మారుతున్న బీసీ సంఘాలు

● బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఇంతవరకు గవర్నర్ ఆమోదం పొందలేదని వైనం ● దానిపై ప్రభుత్వం కూడా జీవో విడుదల చేయలేదు

● కేంద్రానికి పంపకుండానే ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని చెప్పడం ఏమిటి? ● కేంద్రంపై చలో ఢిల్లీ కార్యక్రమాలు పెట్టడం అనేది బీసీలను మోసం చేయడమే ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం




తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీసీ బిల్లు పై రాజకీయాలు చేయడం ఏమటని బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాచిగూడ లోని అభినందన్ గ్రాండ్ లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో రెండు బిల్లులు ఉన్నవి. ఒక బిల్లుకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు శాతం నిర్ణయించే అధికారం రాజ్యంలోని 246 డి6 ప్రకారం రాష్ట్రానికి ఇచ్చారు. జనాభా లెక్కలు అసెంబ్లీ బిల్లు యున్నందున దీనికి డోకా లేదు. వెంటనే అమలు చేయవచ్చు. ఇంకా విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ సవరణ అవకాశం పడవచ్చు. ఇలా రెండు బిల్లులుపై భిన్నభిప్రాయాలు ఉన్నందున దీనిపై నిపుణులతో చర్చించాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకోవాలని చూడడం సరికాదు. బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి సవరణ చేసింది.తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఇంతవరకు గవర్నర్ ఆమోదం పొందలేదు దానిపై ప్రభుత్వం జీవో విడుదల చేయలేదు మరి ఇలాంటి పరిస్థితుల్లో కేంద్రానికి పంపకుండానే ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని చెప్పడం, కేంద్రంపై చలో ఢిల్లీ కార్యక్రమాలు పెట్టడం అనేది బీసీలను మోసం చేయడమే. రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు బీసీలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వారి వారి పరిధిలోని అధికారం ఉపయోగించి బీసీల సంక్షేమానికి ఉపయోగపడే బీసీ రిజర్వేషన్ బిల్లుని ఆమోదించాలని, అమల్లోకి వచ్చేటట్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నీలం వెంకటేష్, అంజి , వేముల రామకృష్ణ , బాగ్యలక్ష్మి, జెల్ల నరేందర్ , సూర్యనారాయణ, పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘనే

### టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన సన్న బియ్యం పథకం ఎన్నికల కోడ్ ఉల్లంఘనే అని టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జే.దశరథ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఒక వైపు ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండగా..మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కోడ్ ఉండగానే కొత్త పథకాలకు శ్రీకారం చుట్టడం సరికాదని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు పథకాలను అమలు చేయాల్సిందేనని, కానీ ఎన్నికల కోడ్ కొనసాగుతుండగా నూతన పథకాలను ప్రారంభించడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను సకాలంలో అమలు చేసి..ప్రజలకు మెరుగైన పాలన అందించాలని దశరథ్ కోరారు.

సూర్య
విజయవాడ
గురువారం
3 ఏప్రిల్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'కమిటీ కుర్రోళ్లు'

## పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై మరో సినిమా



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెల 2024లో విడుదలైన 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుని తెలుగు చిత్రపరిశ్రమలో సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా తన మార్క్‌ను క్రియేట్ చేశారు. ఈ సినిమాలో నటించిన నటీనటుల్లో ఎక్కువ మంది కొత్తవారే కావటం విశేషం. తాజాగా నిహారిక తన నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై రెండో చిత్రాన్ని ప్రారంభించనున్నారు. ఈ సినిమాకు మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల్లో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ప్రతిభావంతుడైన యువ కథానాయకుడు సంగీత్ శోభన్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సంగీత్ సోలో హీరోగా నటించనున్న తొలి సినిమా ఇదే. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు రానున్న రోజుల్లో వెల్లడికానున్నాయి. ఇది వరకే నిహారిక రూపొందించిన వెబ్ ప్రాజెక్ట్స్‌లో హీరో సంగీత్ శోభన్, డైరెక్టర్ మానస శర్మ భాగమయ్యారు. జీ5తో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ రూపొందించిన వెబ్ సిరీస్ 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ'కి మానస శర్మ రచయితగా.. సోనీ లివ్ రూపొందించిన 'బెంచ్ లైఫ్'కి దర్శకురాలిగా పని చేశారు. తాజాగా పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ రూపొందించనున్న ఈ సినిమాతో మానస శర్మ ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్‌గా ఆంగేట్రం చేస్తున్నారు.


## ఆదిత్యరావు గంగాసాని దర్శకత్వంలో హీరోగా ఆశిష్



ప్రతిష్టాత్మక శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ తమ 60వ ప్రొడక్షన్ ని అనౌన్స్ చేశారు. ఇది వారి విజయవంత చిత్ర నిర్మాణ ప్రయాణంలో మెయిన్ మైల్ స్టోన్ ని సూచిస్తుంది. ఈ మూవీలో రౌడీ బాయ్స్, లవ్ మీ చిత్రాలలో అద్భుతమైన నటనతో ఆకట్టుకున్న ఆశిష్ హీరోగా నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో న్యూ డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని డెబ్యు చేస్తున్నారు. ఈ మూవీ హైదరాబాద్ ఓల్డ్ సిటీ నేపథ్యంలో సెట్ చేయబడింది, ఆశిష్ లోకల్ గాయ్‌గా కనిపిస్తున్నారు. ఈ నేపథ్యం కథకు రగ్గడ్ అండ్ గ్రిట్టీ ఎట్మాస్ఫియర్‌తో ఇంటెన్స్‌ని యాడ్ చేస్తోంది. ఇప్పటికే తన మునుపటి పాత్రలలో వెర్సటాలి టీని ప్రజెంట్ చేసిన ఆశిష్, ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ కానున్నారు. మరింత ఇంటెన్స్, మాస్-ఓరియెంటెడ్ లుక్‌లో కనిపించబోతున్నారు. డెబ్యు డైరెక్టర్ ఆదిత్యరావు గంగాసాని ఈ సినిమా కోసం హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన కథని రెడీ చేశారు. ఎక్సయిట్మెంట్ ని మరింత పెంచుతూ, నిర్మాతలు న్యూ ట్యాలెంట్ కోసం ముఖ్యంగా హైదరాబాద్ యాసని ఫ్లూ యంట్‌గా మాట్లాడే వారి కోసం కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేశారు.

## వేసవి కానుకగా 'ఎర్రచీర' - ది బిగినింగ్''


బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న "ఎర్రచీర ది బిగినింగ్" చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తుండగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశా




లతో కూడిన ఈ చిత్రం మొదట శివరాత్రి కానుకగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలలో ఒకరైన ఎన్ వివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్, అనేకమంది అఘోరాలతో శివుడిని అత్యద్భుతంగా చూపిస్తూ షూట్ చేసిన సీక్వెన్స్ అద్భు తంగా వచ్చిందని, కుటుంబం అంతా పిల్లలతో సహా చూసి ఆనందించదగ్గ సినిమా అని అన్నారు.

## 'కరాటే కిడ్: లెజెండ్స్' ట్రైలర్

భారతదేశంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఫ్రాంచైజీలలో ఒకటైన కరాటే కిడ్ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన కొత్త భాగం కరాటే కిడ్: లెజెండ్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రం 2025 మే 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. కరాటే కిడ్ ఫ్రాంచైజీలో ఇప్పటివరకు లేని విధంగా, ఈ ఆరవ భాగంలో రెండు ఐకానిక్ పాత్రలు ు జాకీ చాన్ రాల్ఫ్ మాకియో కలిసి తొలిసారి స్క్రీన్‌పై కనిపించనున్నారు. ట్రైలర్‌లో ఆ పాత్రకు వారు కష్టపడిన విధానం, వారి శిక్షణ, మిస్టర్ మియాగీ లెగసీకి ఘన నివాళిని కూడా అందించడం మీరు ఈ ట్రైలర్‌లో చూశారు. ఈ కథ లీ ఫాంగ్ (బెన్ వాంగ్) అనే కుంగ్ ఫూ ప్రతిభావంతుడిని కేంద్రంగా సాగుతుంది. అతడు తన తల్లితో కలిసి న్యూయార్క్ నగరానికి వచ్చి ఓ ప్రసిద్ధ పాఠశాలలో చేరతాడు. అక్కడ ఒక విద్యార్థిని, ఆమె తండ్రితో స్నేహం ఏర్పడుతుంది. అయితే ఒక లోకల్ కరాటే చాంపియన్‌తో గొడవలు మొదలవ్వడం అతని జీవితాన్ని తలకిందులు చేస్తుంది. ఆ తరువాత జరిగిందేమిటి అనేది ఆసక్తికరంగా ఉంటుంది. తనను తానే రక్షించుకో వాలనే ఉద్దేశంతో, లీ ఫాంగ్ కుంగ్ ఫూ గురువు మిస్టర్ హాన్ మరియు లెజెండరీ కరాటే కిడ్ డేనియల్ లారూసోల నుంచి శిక్షణ తీసుకుంటాడు. ఇద్దరి శైలి మిళితంతో అతడు ఓ అద్భుతమైన మార్షల్ ఆర్ట్స్ పోరుకు సిద్ధమవుతాడు. ఈ ఎపిసోడ్ అందర్నీ ఎంతో అలరించే విధంగా ఉంటుంది.



# కాంటెంపరరీ టెక్నాలజీకి ఈక్వెల్‌గా 'ఆదిత్య 369'



ఒక్కో దర్శకునికి ఒక్కో శైలి ఉంటుంది. కానీ, ఏ శైలిలో అయినా, ఏ తరహా అయినా, ఎటువంటి ట్రెండ్ అయినా తనకంటూ ఒక ప్రత్యేకతను చూపిస్తూ సినిమాలు సృష్టించిన ఆల్ రౌండర్ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు. ఆయనకు తెలుగులో ఎంత పేరుందో, తమిళ, కన్నడ భాషల్లో కూడా అంతే పేరు ఉంది. ఒక్క మాటలో చెప్పాలంటే, ఆయనవన్నీ పాన్ ఇండియా కాన్సెప్ట్‌లే. ఆయన తెరకెక్కించిన దృశ్యకావ్యాల్లో నందమూరి బాలకృష్ణతో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన 'ఆదిత్య 369' ముందువరుసలో నిలుస్తుంది. 34 సంవత్సరాల తర్వాత సరికొత్తగా ముస్తాబై ఈతరం ప్రేక్షకుల్ని సైతం మంత్రముగ్ధుల్ని చేసేందుకు "ఆదిత్య 369" ఏప్రిల్ 4న వస్తున్న సందర్భంగా.. ఆ చిత్ర విశేషాల్ని ఎంతో ఇష్టంగా నెమరువేసుకున్నారు 93 ఏళ్ళ నవ యువ దర్శకులు సింగీతం శ్రీనివాసరావు. 34 ఏళ్ల క్రితం విడుదలైన ఆదిత్య 369 సినిమా మళ్లీ ఇప్పుడు రీ రిలీజ్ కావడం, ఇప్పుడున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి 4కె డిజిటలైజేషన్,

**5.1 సౌండ్ మిక్స్‌తో వస్తుండటం ఎలా అనిపిస్తుంది సార్..?**

సింగీతం : ఇది చాలా చాలా వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఎందుకంటే అప్పుడెప్పుడో మేము ఆదిత్య 369 సినిమాను ఒక టైప్ ఆఫ్ టెక్నికల్ యాక్సిలరెన్స్‌లో చేశాము. ఇంత టెక్నికల్ అడ్వాన్స్‌మెంట్ ఉంటుందని అప్పుడు మాకు తెలియదు. ఇంత టెక్నాలజీ వచ్చిన తర్వాత.. అరెరే ఈ సినిమాని ఇప్పుడు సినిమాను తీసుంటే బాగుండే అనిపించిన క్షణాలు ఉన్నాయి. నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ సినిమాను కంప్లీట్‌గా అప్‌గ్రేడ్ చేసి, కాంటెంపరరీ టెక్నాలజీకి ఈక్వెల్‌గా చేసి రీ రిలీజ్ చేస్తానంటే.. ఆసక్తి ఉన్న ప్రేక్షకులకే కాదు నాలాంటి వాళ్లకి కూడా చూడాలనిపిస్తుంది. నిజంగా ఇది ఒక థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్.. చాలా బాగుంది.. ఇంట్రెస్టింగ్‌గానూ ఉంది.

**ఇటువంటి సైన్స్ ఫిక్షన్ మూవీ చేద్దామన్న ఆలోచన ఎప్పుడు మొదలైంది సార్?**

సింగీతం : చాలామంది బ్యాక్ టు ద ఫ్యూచర్ 'ఇన్స్పిరేషన్‌తో ఈ సినిమా తీశానని అంటారు. కానీ కాదు. నేను కాలేజీ రోజుల్లోనే హెచ్. జి. వెల్స్ రచించిన నవల ది టైం మిషన్ చదివాను. అది వేరే కథ. టైం ట్రావెల్, సైన్స్, ఫిక్షన్.. ఇవన్నీ అం దులో ఉంటాయి. వాటి గురించి కాలేజ్ మేట్స్ తో డిస్కస్ చేయడం జరిగింది. అయితే బ్లాక్ అండ్ వైట్ లో టైం ట్రావెల్ కాన్సెప్ట్‌తో టైం మెషిన్ సినిమాలు హాలీవుడ్‌లో చాలా వచ్చాయి. నేను డైరెక్టర్ అయిన తర్వాత ఇది ఒక సబ్జెక్టుగా తీస్తే బాగుంటుంది అన్న ఆలోచనతో దానికి సంబంధించిన లైన్ ఆర్డర్ మొత్తం రఫ్ గా పెట్టుకున్నాను, ఆ తర్వాత ఇది ఎలా చేద్దాం? ఎవరితో చేద్దాం? అని ఆలోచిస్తున్నప్పుడు.. బెంగళూరు ఫ్లయిట్‌లో ఎస్పీ బాలసుబ్రమణ్యంతో నేను ట్రావెల్ చేయడం జరిగింది. ఆ సమయంలో ఇద్దరం అదీ ఇదీ మాట్లాడుకుంటుండగా.. నా దగ్గర ఒక సబ్జెక్టు ఉందని నేను చెప్పడం మొదలు పెట్టాను. ఆయన ఫుల్ ఎక్సైట్ అయ్యారు. 'కాన్సెప్ట్ చాలా బాగుంది.. మనం ఇది తప్పకుండా చేయాలి' అని అన్నారు. శివలెంకకృష్ణప్రసాద్‌కి తెలుసో తెలియదో.. ఎస్పీ బాలసు బ్రమణ్యం ఇద్దరు ముగ్గురు పెద్ద పెద్ద ప్రొడ్యూసర్లకు స్టోరీ గురించి చెప్పారు. కానీ వారికి సైన్స్ ఫిక్షన్ అనే కాన్సెప్ట్ అర్థం కాలేదు. ఇదేదో ఒక ఫాంటసీ సినిమా అనుకున్నారు. కానీ ఎస్పీ బాలసుబ్రమణ్యం మాత్రం కథను బాగా నమ్మారు. కృష్ణ ప్రసాద్ కి చెప్పారు. ఆయనకు కూడా సైన్స్ ఫిక్షన్ అనేటు వంటి జోనర్ గురించి తెలియదు. కానీ ఆయన గొప్పతనం ఏంటంటే.. పెద్ద పెద్ద నిర్మాతలే ఇదేమిటని సందేహిస్తున్న సమయంలో ఇందులో ఏదో ఉంది అనేటువంటి ఫీలింగ్ ఆయ నకు వచ్చింది. ఇది మామూలు ఫాంటసీ కాదు.. మామూలు చరిత్ర కాదు.. ఇది ఇంకేదో ఉంది.. అని చెప్పి ఒక గుడ్డి నమ్మ కంతో కృష్ణప్రసాద్ దూకేశారు (నవ్వులు). అంటే ముందు వెనుక చూసుకోలేదు. ఎలా చేస్తామో తెలియదు. స్విమ్మింగ్ గురించి తెలుసుకుని నీళ్లలోకి దూకడం కాదు.. ముందు నీళ్లల్లోకి దూకి స్విమ్మింగ్ నేర్చుకోవడం అన్న చందంగా చేశారు. ఆ క్రెడిట్ మొత్తం కృష్ణ ప్రసాద్ దే. చాలా గట్ ఫీలింగ్‌తో ముందుకు వచ్చారు.

# దర్శకేంద్రుడి చేతుల మీదుగా "ఫణి"

దర్శకుడు వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ "ఫణి". ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు %డ% ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణిలో కేథరీన్ ట్రెసా లీడ్ రోల్ లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్ కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ,




మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈవెంట్‌లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా "ఫణి" సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ - ఆదిత్య అంటే సూర్యుడు. సూర్యుడు అన్ని దేశాల్లో ఉదయిస్తాడు. అలా "ఫణి" సినిమాను గ్లోబల్ మూవీగా రూపొందిస్తున్నారు వీఎన్ ఆదిత్య. ఆదిత్య నా దగ్గర పని చేయలేదు. కానీ నాకు ఇష్టమైన వాడు. అతను కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు. వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో "ఫణి" సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్‌లో కనిపిస్తుందనే అనేది ఆసక్తి కలిగిస్తోంది. ఈ మూవీ టీమ్ అందిరికీ ఆల్ ది బెస్ట్. "ఫణి" సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

# సోషల్ మీడియా మితిమీరి వాడడంతో వచ్చే ప్రమాదమే 'శారీ'

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ చేస్తున్న కొత్త సినిమా 'శారీ'. ఈ చిత్రంలో సత్య యాదు, ఆరాధ్య దేవి ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని సైకలాజికల్ థ్రిల్లర్ కథతో దర్శకుడు గిరి కృష్ణ కమల్ రూపొందించారు. ఆర్జీవీ, ఆర్వీ ప్రొడక్షన్స్ ఎల్ఎల్ పీ బ్యానర్‌పై ప్రముఖ వ్యాపారవేత్త రవిశంకర్ వర్మ నిర్మించారు. 'శారీ' సినిమా 4న తెలుగు, హిందీ, తమిళం, మలయాళ భాషలలో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ రోజు హైదరాబాద్‌లో 'శారీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ - సోషల్ మీడియాను మితిమీరి ఉపయోగించడం వల్ల జీవితంలో ఎలాంటి



భయంకరమైన పరిస్థితులు ఏర్పడటానికి అవకాశాలు ఉన్నాయి అనే పాయింట్ మీద చేసిన చిత్రమే 'శారీ'. ఈ సినిమాకు నేను మూల కథ అందించాను. నేను చేసిన స్క్రిప్ట్ కంటే చాలా గొప్పగా దర్శకుడు గిరికృష్ణ కమల్ మూవీని రూపొందించాడు. కమల్ నాతో చాలా కాలంగా జర్నీ చేస్తున్నాడు. నా మూవీస్ కు వర్క్ చేశాడు. తనతో ఈ సబ్జెక్ట్ గురించి డిస్కషన్ చేసినప్పుడు అతని ఆలోచనలు నచ్చి మూవీ డైరెక్ట్ చేసే అవకాశం ఇచ్చాను. కథ రాసినప్పుడు నేను ఊహించుకున్న దాని కంటే బాగా మూవీని రూపొందించాడు. డీవోపీ శబరి, మ్యూజిక్ డైరెక్టర్ శశిప్రీతమ్..ఇలా నా టీమ్ అంతా 'శారీ' సినిమాకు మంచి ఔట్ పుట్ ఇచ్చారు. డీవోపీ శబరి సినిమా మూడ్ ను తన విజువల్స్ ద్వారా క్రియేట్ చేయగలిగాడు. శశిప్రీతమ్ టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం మంచి సాంగ్స్ చేశాడు. సినిమాలోని ఎస్సెన్స్ ను తన మ్యూజిక్ ద్వారా రిఫ్లెక్ట్ చేశాడు శశిప్రీతమ్. సినిమాలోని మూడు పాటలకు సుభాష్ మంచి కొరియోగ్రఫీ చేశాడు. శారీ సినిమాకు టాలెంటెడ్ టీమ్ వర్క్ చేసింది. నా కంటే వాళ్ల కాంట్రిబ్యూషన్ ఈ సినిమాకు ఎక్కువగా ఉందని చెప్పగలను అన్నారు.

# 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్




టీవీ యాంకర్ టర్న్డ్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా దర్శకులు నితిన్, భరత్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయింది?**

మేము టెలివిజన్లో డిఫరెంట్ షోస్ చేశాం. అప్పటినుంచి ప్రదీప్ గారు పరిచయం. ఆయన ఫస్ట్ సినిమాకి చివర్లో ఒక ప్రమోషన్ సాంగ్ షూట్ చేయాల్సి వచ్చింది. అది మాకు ఎక్సయిటింగ్‌గా అనిపించింది. ప్రదీప్ తో చాలా క్రియేటివ్ థాట్స్ షేర్ చేసుకుంటాం. ఒకసారి ఈ ఐడియా చెప్పాము. బావుందన్నారు. తర్వాత బౌండ్ స్క్రిప్ట్ చేసి మొత్తం నరేషన్ ఇచ్చాం. ఆయనకు నచ్చింది. అలా ఈ మూవీ స్టార్ట్ అయింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పవన్ కళ్యాణ్ టైటిల్ కదా.. ఈ సినిమాకి ఎంత జస్టిఫికేషన్‌గా ఉంటుంది?**

ఈ సినిమాకి ఈ టైటిల్ యాప్ట్ అవుతుంది కాబట్టే తీసుకున్నాను. ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. కచ్చితంగా పబ్లిసిటీ పరంగా ప్లస్ అవుతుంది. అయితే ఈ యాప్ట్‌గా ఉండడం వల్లనే ఈ టైటిల్‌ని తీసుకోవడం జరిగింది.

**టీవీ నుంచి సినిమాలకి రావడం ఈ జర్నీ ఎలా ఉంది?**

ఇది బ్యూటిఫుల్ జర్నీ. టెలివిజన్ డిఫరెంట్, మూవీ డిఫరెంట్. ఫిక్షన్‌కి నాన్ ఫిక్షన్ కి చాలా తేడా ఉంటుంది. మేము ఫిక్షన్ కి అసిస్టెంట్ డైరెక్టర్స్ గా కూడా పనిచేయలేదు. నాన్ ఫిక్షన్ లో జడ్జిమెంట్ ఈజీగా తెలుస్తుంది. కానీ సినిమా అలా కాదు.. ఒక్కొక్క సీన్ ఒక్కొక్క టైంలో ఒక్కొక్క పరిస్థితిలో షూట్ చేయాల్సి వస్తుంది. దాన్ని రియాక్షన్ ఎలా ఉంటుందో సినిమా రిలీజ్ అయినంత వరకు అర్థం కాదు. అయితే మాకు చాలా మంచి టీం ఉంది. మా డిఓపి బాల్ రెడ్డి, మ్యూజిక్ రదన్ చాలా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. చాలా బాగా సపోర్ట్ చేశారు. మంచి టీం వర్క్‌తో సినిమాని అద్భుతంగా చేసాం.

**మీరు స్కిట్స్ ఎక్కువ చేసేవారు కదా.. దాని నుంచి ఏమైనా తీసుకున్నారా?**

ప్రతి స్కిట్ ఒక కథ. అయితే సినిమా కొంచెం పెద్ద కథ. ఇందులో కామెడీ అంతా కూడా చాలా సిచువేషనల్‌గా ఉంటుంది. చాలా ఆర్గానిక్‌గా ఉంటుంది. ఇందులో సిచువేషన్ కామెడీ ఎక్కువగా ఉంటుంది, ఇది ఒక రొమాంటిక్ ఎంటర్టైనర్ లాగా ఉంటుంది. బ్రహ్మానందం. సత్య పాత్రలన్నీ కథలో ఆర్గానిక్‌గా ఉంటాయి. ఆ పాత్రలని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తారు.

# యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్

## బ్లడ్ రోజస్



టీబీఆర్ సినీ క్రియేషన్స్ లో కె,నాగన్న మరియు కె లక్ష్మమ్మ సమర్పణలో హరీష్ కె నిర్మాతగా ఎల్లప్ప కో ప్రొడ్యూసర్ గా ఎంజిఆర్ రచయిత మరియు దర్శకత్వంలో వస్తోన్న చిత్రం బ్లడ్ రోజస్. ఈ చిత్ర ప్రెస్ మీట్ హైదరాబాద్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. డైరెక్టర్ ఎంజిఆర్ మాట్లాడుతూ... బ్లడ్ రోజస్ సినిమా లో రంజిత్ రామ్, అప్సర రాణి చక్కగా నటించారు, శ్రీలు, క్రాంతి కిల్లి ఇపాటెన్స్ రోల్స్ లో కలిపించబోతున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మణికుమార్ ద్వారా ఈ సినిమా చేసే అవకాశం వచ్చింది, కో ప్రొడ్యూసర్ ఎల్లప్ప సహకారం మరువలేనిది, నిర్మాత హరీష్ కె అభిరుచిగల ప్రొడ్యూసర్, సినిమాను రిచ్ గా మంచి ప్రొడక్షన్ వాల్యూస్ లో నిర్మించారు. నన్ను నమ్మి నాకు ఈ ప్రాజెక్ట్ ఇచ్చినందుకు హరీష్ కె గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. నిర్మాత హరీష్ కె మాట్లాడుతూ... మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మణికుమార్ ద్వారా డైరెక్టర్ ఎంజిఆర్ పరిచయం అయ్యారు, బ్లడ్ రోజస్ సినిమా బాగా వచ్చింది. మాకు మీ అందరి సపోర్ట్ కావాలని అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044